మీ ఇంటికి మీరు దూరంగావున్నా మీ ఇంట్లో వున్నట్లు అనుభూతిని కల్గించేటట్లు
న్యూ హ్యారిడైజ్ హోటల్
(ఉన్నత స్థాయి చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
అన్నిచోట్లకు దగ్గరగా నగరమధ్యన వున్నది.
అతి సమంజసమైన ఛార్జీలు
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
(B. N. P.)

Reg. No. H-534 4 పేజీలు: 7 నయాపైసలు

# ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి
తయారు చేయువారు:
Research Chemical Laboratories
Madras-4, Bangalore-3, New Delhi 1
RECHLAB'S Iris INK

సంపుటి 3 హైదరాబాద్, మంగళవారం 25-3-1958 సంచిక 251

# రాష్ట్రంనుంచి రాజ్యసభకు నలుగురు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

## కమ్యూనిస్టులకు, సోషలిస్టులకు చెరొక స్థానం

హైదరాబాద్, మార్చి 24

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీనుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో మొత్తం ఆరు స్థానాలలోనుంచి కాంగ్రెస్ నాలుగు స్థానాలను గెల్చుకున్నది.

మిగతా రెండు స్థానాలలో కమ్యూనిస్టులకొకటి, సోషలిస్టుల కొకటి లభించినవి.

ఈ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల పేర్లు: శ్రీమతి సీతా యువ్వదేవి, శ్రీ నాన్లా వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. హెచ్. సామ్యుఎల్, శ్రీ ఎస్. చెన్నారెడ్డి (పీఠంకూడా కాంగ్రెస్ అభ్యర్థులు) శ్రీ కె.ఎల్.నరసింహం (కమ్యూనిస్టు) శ్రీ ఎ. చక్రధరరావు (సోషలిస్టు)

ఈరోజున ఎన్నుకోబడిన ఆరుగురు అభ్యర్థులలో నుంచి శ్రీ ఎం. హెచ్. సామ్యుఎల్, శ్రీ ఎస్. చెన్నారెడ్డి (కాంగ్రెస్ వారు) శ్రీ కె ఎల్. నరసింహం (కమ్యూనిస్టు) ప్రస్తుతంసభ్యులుగా ఉన్నవారే

స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసిన శ్రీ కొమ్మారెడ్డి నర్సారాయణ, ప్రొఫెసర్ కిషన్‌చంద్ ఓడిపోయారు

మొత్తం 301 మంది సభ్యులు కల్గి ఉన్న శాసనసభలో కాంగ్రెస్‌కు 218 స్థానాలుఉన్నాయి కాంగ్రెస్ అధికారికంగా నల్గురు అభ్యర్థులను నిలబెట్టినది. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఉమ్మడి మద్రాసు రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ పి. సీతారామరెడ్డిగారిని బలపరచినది ఆంధ్ర సభ్యులందరూ గెలిచారు. స్వతంత్రుడు మాత్రం ఓడిపోయాడు.

### స్వతంత్రులకు ఘోర పరాజయం

కమ్యూనిస్టులు, సోషలిస్టులు చెరొక సభ్యుడిని మాత్రమే పోటీకి పెట్టారు. వారిద్దరూ గెలిచారు. ఓడిపోయిన వారందరూ స్వతంత్రులే

శ్రీమతి సీతాయువ్వదేవి, శ్రీ కె. ఎల్. నరసింహం మొదటి రౌండ్‌లో ఎన్నుకోబడ్డారు, శ్రీమతి సీతాయువ్వదేవిగారికు అందరికంటే ఎక్కువ అంటే 48 ఓట్లు వచ్చాయి శ్రీ కె.ఎల్. నరసింహంకు 43 ఓట్లు వచ్చాయి మిగతా అభ్యర్థులు అందరు తర్వాత కౌంటింగ్‌లో ఎన్నికైనారు

### ఓట్ల వివరాలు

ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి:
శ్రీమతి సీతాయువ్వదేవి (42). శ్రీ కె.ఎల్. నరసింహం (కమ్యూనిస్టు) (43). శ్రీ నాన్లా వెంకటేశ్వరరావు (41) శ్రీ యువులు ఎం. హెచ్. సామ్యుఎల్ (కాంగ్రెస్) 40 శ్రీ ఎస్. చక్రధరరావు (సోష) 40 శ్రీ ఎస్. చెన్నారెడ్డి 39. శ్రీ పి. సీతారామారెడ్డి (స్వ) 27. శ్రీ జె. హెచ్. పట్టాభి (స్వ) (19). శ్రీ కొమ్మారెడ్డి నర్సారాయణ (స్వ) 2. ప్రొఫెసర్ కిషన్‌చంద్‌కు, శ్రీ ఎం. రామయ్యనాయుడుగారలకు ఒక్క ఓటుకూడా రాలేదు

శ్రీ ఎన్. వి. రెడ్డి పోటీనుంచి విరమించుకొన్నారు. మూడు ఓట్లు చెల్లలేదు

మొత్తం 301 మంది అసెంబ్లీ సభ్యులలో నుంచి 294 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు.

రాజ్యసభ నుంచి తప్పుకు రిటైర్ కానున్న అర్గురు సభ్యులలో నల్గురు కాంగ్రెస్ వారు, మిగతా ఇద్దరు ప్రజాస్వామ్యవాదులు ఉన్నారు కాంగ్రెస్ తరఫున నాలుగు స్థానాలు గెలుచుకోవటంతో కాంగ్రెస్ బలం పూర్తిగా ఉన్నదన్నమాట. సోషలిస్టులకు, కమ్యూనిస్టులకు కొత్తగా చెరొకస్థానం లభించినది. కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన శ్రీ కె. ఎల్. నరసింహం ప్రస్తుతం సభ్యులుగా ఉన్నవారే కాని ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఎన్నుకోబడినవారు.

### మద్రాసులో ఐదుగురు కాంగ్రెసు అభ్యర్థులకు విజయం

మద్రాసు, మార్చి 24

మద్రాసుఅసెంబ్లీనుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో ఐదుగురు కాంగ్రెసు అభ్యర్థులు, ఒక భారత జాతీయ డెమోక్రాటిక్ ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నుకోబడ్డారు ఈ ఆరుస్థానాలకు ఒక డి. ఎమ్. కె. అభ్యర్థిపోకలని మొత్తం 11 మంది పోటీచేశారు.

### కేరళలో ఇద్దరు కమ్యూనిస్టులు, ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

తిరువనంతపురం, మార్చి 24

కేరళ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో ఈ రోజున ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు, ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నుకోబడ్డారు.

## త్రిమూర్తుల భార్యలకు విజ్ఞప్తి

స్కార్బరో, ఇంగ్లండు మార్చి 24

అధమంపక్షమైనా మీభర్తలకు నయానా, భయానా చెప్పి, లేదా వారిని పట్టి బల్కాని, పడించి మొత్తం మీద ఏదో ఒకవిధంగా శిఖరాగ్ర సమావేశం జరిగేటట్లు చూడవలసినదిగా రష్యా అధినేత కృష్చేవ్, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ గార్ల భార్యలకు ఇంగ్లండ్‌లోని కుపిత యువతీ జన సంఘం తరపున నేటిదినం ఇక్కడినుంచి ఒక విజ్ఞాపన పత్రం పంపబడినట్టు రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు.

ముగ్గురు అధినేతల భార్యలకు పై విజ్ఞాపన పత్రాన్ని విడివిడిగా మూడు కవర్లలో పెట్టి, వాటిని రిజిస్టర్ చేసి పంపించారట.

విజ్ఞాపన పత్రంలో ఈ విధంగా పేర్కొనబడినది:

"మొత్తం మీద ఏదో ఒక విధంగా మీ భర్తలను బొంగరదిని శిఖరాగ్ర సమావేశం విషయంలో తగిన చర్యలు గైకొనేటట్లు చూడండి."

ఈ సంస్థ నాయకురాలైన అనిటా నాక్ (వయస్సు 18) ఈ సందర్భంలో లేఖనెత్తిన కొత్త నినాదం ఏమిటంటే...

"భర్తలను లాంగ దీయగల భాగ్యలంతా ఏకంకండి."

## అణ్వస్త్ర పరీక్షలు

### రష్యా తనంతట తాను విరమించుకో వచ్చునట

### వాషింగ్టన్‌లో ఊహాగానాలు

వాషింగ్టన్, మార్చి 23

ఇతరుల విషయం ఎలా ఉన్నా అణ్వస్త్ర పరీక్షలను తనంతటతాను నిలిపివేయటానికి సిద్ధంగా ఉన్నట్టు సోవియట్ యూనియన్ హఠాత్తుగా ఒక ఆశ్చర్యకరమైన ప్రకటన చేయవచ్చునని ప్రస్తుతం ఇక్కడ రకరకాల వార్తలువ్యాప్తిలోఉన్నాయి.

అణ్వస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా ఆపివేయటానికి సిద్ధంగా ఉన్నట్లు రష్యా ప్రకటించవచ్చునని మరికొన్ని వార్తలు తెలుపుతున్నాయి.

ఈ వార్తలకు అధికారిక తగిన ప్రకటనలేకపోయినప్పటికీ రష్యా ఆకస్మికంగా చేయవచ్చునన్న ఊహాగానాలు అమెరికా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదనటానికి మట్టుకు చాలా ఆధారాలు కనపడుతున్నాయి.

సోవియట్ యూనియన్ పసిఫిక్ ప్రాంతాల సైబీరియాలో త్వరితగతిని ఇంకా మొదలు కాకపోయినప్పటికీ రోజు కొకటిగా అణ్వస్త్ర పరిశోధనలను సాగించటంలోని అంతరార్థం ఏప్రిల్‌లో అమెరికా తన పరీక్షలను సాగించ బోవటానికి ముందుగానే రష్యా తన పరిశోధనలను త్వరితగతిని పూర్తిచేసి హఠాత్తుగా ఒక ప్రకటన

(మిగతా 4వ పేజీలో)

## బెంగాల్ మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం

### మార్చి 27న అసెంబ్లీ చర్చ

కలకత్తా, మార్చి 24

బెంగాల్ మంత్రివర్గంపై ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చకు రానున్న సందర్భంలో మార్చి 27వ తేదీనాడు రాష్ట్రప్రజలందరూ మంత్రివర్గానికి వ్యతిరేకంగా సభలు, ఊరేగింపులు ఏర్పాటుచేయాలని ప్రతిపక్ష నాయకులు ఈరోజున విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిపై శ్రీ జ్యోతిబాసు (కమ్యూనిస్టు), డాక్టర్ ప్రఫుల్లచంద్ర ఘోష్ (పి.ఎస్.పి.) శ్రీ హేమంత కుమార్ బాసు (ఫార్వర్డ్ బ్లాకు) శ్రీ జతిన్ చక్రవర్తి (ఆర్. ఎస్. పి) శ్రీమతి లావణ్య ప్రభాఘోష్ (లోక్ సేవక్ సంఘ).

## డాగ్ హేమర్‌షెల్డ్ మాస్కోచేరిక

మాస్కో, మార్చి 24

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డ్ ఈరోజున రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోను కలిశారు. శ్రీ హేమర్ షెల్డ్ నిన్నరాత్రి మాస్కో చేరుకున్నారు.

న్యూఢిల్లీ, మార్చి 24

క్రిస్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈరోజున క్రిస్ రాజుకు ఒక సందేశం పంపారు

## డ్రైవర్ ప్రజ్ఞవలన తప్పిన రైలు ప్రమాదం

విజయవాడ, మార్చి 24

మద్రాసుకు వెడుతున్న డీలక్స్ ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్ డిక్రిజ్ తెలివిగా ప్రవర్తించటం వల్ల ఈరోజున ఒక ఘోరమైన రైలుప్రమాదం తప్పినది.

కలకత్తాకు వెడుతున్న మెయిల్ మద్రాసు డీలక్స్ ఎక్స్‌ప్రెస్ గంటకు 38 మైళ్ళ మీదట ఉన్న మాచవరం స్టేషన్‌లో బ్రేకు కావలసినవి. సిగ్నల్ పొరపాటువలన డీలక్స్ ఎక్స్‌ప్రెస్ వచ్చి నిల్చున్నా పట్టాలపై కి, కలకత్తా మెయిల్‌ను కూడా వదలటం జరిగినది. ఇంజన్ డ్రైవర్ తన ట్రెయిన్ సుమారు 50 గజాల దూరంలో ఉన్నదనగా ముందు కలకత్తా మెయిల్ నిల్చుని ఉండటంచూచి వెంటనే బ్రేకులు వేసి రెండు రైళ్ళు గుద్దుకొనకుండా చేశాడు;

మెయిల్ రైలులో ప్రయాణం చేస్తున్న అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్బర్స్ విలేఖరులతో మాట్లాడుతూ డ్రైవర్ సమయోచితంగా ప్రవర్తించకపోయిన పక్షంలో మరొక పెద్ద రైలు ప్రమాదం జరిగేదని అన్నారు. రైల్వేల భద్రతా చర్యలను గురించి చర్చలు జరపటానికిగాను రైల్వే అధికారులు, ఉద్యోగులు సంయుక్త సమావేశం ఒకటి వెంటనే జరపాలని ఆయన అన్నారు. ప్రయాణీకులలో తిరిగి విశ్వాసాన్ని సృష్టించడానికిగాను ఇతర అన్నివసతులకంటే భద్రతా చర్యలకు అధిక ప్రాముఖ్యమివ్వాలని ఆయన అన్నారు.

## ప్రస్తుతానికి రాష్ట్రపతి ప్రతి విదేశ పర్యటన

### తలపెట్టలేదు

న్యూఢిల్లీ, మార్చి 24

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ త్వర్లో విదేశాలకు వెళ్ళవలసిన ఆహ్వానాలు కొన్ని ఆయన అందుకున్నారు కాని ఆయన ఇప్పటికిప్పుడు విదేశాలకు వెళ్ళటానికి ఇష్టపడటంలేదని అన్నారు. ఈరోజున అధికారికంగా ఖండించబడినది.

రాష్ట్రపతి ఇంతలో ఆలాంటి పర్యటన తలపెట్టలేదని ప్రకటించబడినది.

రాష్ట్రపతి త్వరలోనే ఆస్ట్రేలియా దేశాల పర్యటనకు వెళ్తున్నారని గతవారం కొన్ని పత్రికలు ఒక వార్త ప్రచురించినవి

## "ఆట్జీరియాదినం"

### మార్చి 30 వ తేదీన జరపటానికి కాంగ్రెస్ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 24

మార్చి 30 వ తేదీ నాడు దేశవ్యాప్తంగా బహిరంగ సభలు జరిపి, ఊరేగింపులు తీసి "ఆట్జీరియాదినం" జరపాలని భారత జాతీయ కాంగ్రెస్ నిర్ణయించినది.

## విమానం అదృశ్యం

ఖాట్మండూ, మార్చి 24

నిమా (దక్షిణ నేపాల్) నుంచి ఖాట్మండూ వెడుతున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం ఒకటి జాడ తెలియకుండా పోయినది. దానిలో ఎంతమంది ప్రయాణీకులున్నారనే విషయం కూడా తెలియలేదు.

## న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్కు, మార్చి 24

| | |
|---|---|
| నేటి ప్రారంభ ధర: | 35. 96 |
| నేటిముగింపు ధర: | 35. 14 |

## పాఠ్యపుస్తకాల ప్రచురణకు ప్రత్యేక ముద్రణాలయం

### అసెంబ్లీలో శ్రీ గోపాలరెడ్డి వెల్లడి: సప్లిమెంటరీ డిమాండ్ల ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 24

వరదబాధితుల సహాయార్థం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయటానికి, పటేటా దానికి 75 లక్షల రూపాయలు కేటాయించటానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు 1957-58 బడ్జెట్‌కు సంబంధించి రూ. 12,3 ,44,600 మేరకు సప్లిమెంటరీ డిమాండులను ప్రవేశపెట్టిన సందర్భంలో ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అసెంబ్లీలో నేడు ప్రకటించారు.

రెండవ ఫైనాన్స్ కమిషన్ సూచన ననుసరించి ఏర్పాటుచేయబడుతున్న ఈ నిధి ప్రకృతివైపరీత్యం వల్ల అకస్మాత్తుగా పడిన విపత్తులను పట్టుకొనటానికి వినియోగింపబడగలదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. నేడు ప్రతిపాదింపబడిన సప్లిమెంటరీ డిమాండులలో ఈ నిధికి 70 లక్షల రూపాయలు కేటాయింపు జరిగింది. 1957-58 బడ్జెట్‌లో ఇంతకుముందే ఐదు లక్షల రూపాయలు కేటాయించబడినవి.

శ్రీ గోపాలరెడ్డిగారు అభ్యర్థించిన ఇతర మొత్తాలు 200 రూపాయలలోపు తేడాగల్గుతుమంజూరు చేయబడిన అదనపు కరువు భత్యాన్ని చెల్లించటానికి ఎగువ సహకార్యోద్యోగులు ఉద్యోగించబడినట్టి

సప్లిమెంటరీ డిమాండులు వెల్లడించిన మరొక విషయం ఏమిటంటే ఆయుర్వేదంలో పరిశోధనలు, జరిపించటానికి, మూలికావృక్షాలను నాటటానికి సంబంధించిన రెండు పథకాలను ప్రభుత్వం మంజూరుచేసినది.

ఇంతేగాక, రాష్ట్రంలోనిపాఠశాలకు కావలసిన పాఠ్యపుస్తకాలను స్వయంగా ప్రచురించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అమలుపరిచే నిమిత్తం 1,20,000 రూపాయలు మంజూరు చేయవలసిందిగా కూడా శ్రీ గోపాలరెడ్డి సభవారిని అభ్యర్థించారు. విద్యాశాఖ అమలుపరిచే కేంద్ర వ్యాపార పద్ధతులపై పాఠ్యపుస్తకాలను ముద్రించటానికి ఒక ప్రత్యేక ముద్రణాలయ విభాగాన్ని ఏర్పాటు చేయదలచినట్టు కూడా శ్రీ గోపాలరెడ్డిగారు వెల్లడించారు. గడచిన జనవరిలో ఏర్పాటు చేయబడిన రోడ్డు రవాణాకు కేటాయించబడిన

(మిగతా 4వ పేజీలో)

## ప్రభుత్వ విధానాలపై భేదాభిప్రాయం

### పశ్చిమ బెంగాల్ మంత్రి రాజీనామా కారణాలు

కలకత్తా, మార్చి 24

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో సభ్యత్వానికి రాజీనామా పెట్టిన మాజీ న్యాయమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, అసెంబ్లీ సభ్యత్వానికి కూడా రాజీనామా సమర్పించాలని నిశ్చయించుకున్నారు.

మంత్రివర్గానికీ, తనకుమధ్య ప్రధాన విషయాలలో యేర్పడిన విభేదాలు చాలా తీవ్రమైనవడంవల్ల. సమాధానం కలిగేలేవకాబట్టి లేనందువల్ల తాను రాజీనామా ఇస్తున్నానని ఆయన అంటున్నారు.

### కాంగ్రెసు పార్టీకి, అసెంబ్లీ సభ్యత్వానికి కూడా రాజీనామా

అసెంబ్లీలో తమ రాజీనామాపై ప్రకటన చేస్తున్న సందర్భంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. తాము వాసుకొని వచ్చిన ప్రకటనను మధ్యలో ఆపి "నేను కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ కార్యదర్శి నియోజకవర్గం నుంచి 7 వేల మెజారిటీతో ఎన్నికైనాను గనుక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి వెడలగుతున్నప్పుడు అసెంబ్లీకి కూడా రాజీనామాచ్చి తిరిగి ఎన్నికలలో పోటీ చేయడం ధర్మమని భావిస్తున్నానని అన్నారు.

అసెంబ్లీ సభ్యత్వానికి ఆయన మార్చి 27 నాడు రాజీనామా ఇస్తారట. అనమయంలో అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో "ఏవైనా ఆరోపణలు చేయటం జరిగితే వాటికి సమాధానమిస్తాను" అని అన్నారాయన.

ప్రభుత్వంలో అవినీతిని గురించి తాను కేవలం ఆరోపణలపై విచారణ జరపడానికి ప్రభుత్వం స్వతంత్రాధికారాలుగల ఒక ట్రిబ్యునల్ ను ఏర్పాటుచేస్తే అప్పుడు తెలుస్తుంది అని ఆయన అన్నారు.

## ఆంధ్రలో రేవుల అభివృద్ధి

### కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు అసెంబ్లీలో రవాణా మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 24

విశాఖపట్టణం రేవుపై ఒత్తిడిని తగ్గించడానికిగాను కాకినాడ రేవును అభివృద్ధిపరచడానికి అవకాశం కలదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రవాణా మంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారు ఈ రోజున సూచించారు.

సివిల్ వర్క్స్ శాఖ ఖర్చుల నిమిత్తం మంత్రిగారు అన్నారు. సుమారు 10.18 కోట్ల రూపాయలు మంజూరుచేయాలని అసెంబ్లీ కోరిన సందర్భంలో శ్రీ నరసింగరావు నెల్లూరుజిల్లాలోని గూడూరు తదితర ప్రాంతాలలో లభ్యమవుతున్న ఆభ్రకాన్ని ఎగుమతి చేయడానికి వీలుకల్పించేటందుకై కృష్ణపట్టణం రేవు అభివృద్ధి పరచబడుతుందని అన్నారు.

మచిలీపట్టణం రేవును ఇంకాబాగా అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వం ఆ రేవుకు సంబంధించి ఒక సముద్రాన్ని సర్వేచేయించినది అని ఆయన అన్నాడు.

ఆంధ్రప్రదేశ్ సముద్రతీరంలో ఉన్న ఇతర చిన్న చిన్న రేవులను కూడా అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన తెలియజేశారు.

### తెలంగాణా వెనకబడిన తనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అందులో ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతం రవాణాసౌకర్యాల విషయంలో చాలా వెనకబడి ఉన్నదని శ్రీ నర్సింగరావుగారు అన్నారు. అందుకే వచ్చే సంవత్సరంలో ప్రస్తుత రోడ్ల నిర్వహణకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక మొత్తం కేటాయించబడింది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగి, హైదరాబాద్ నగరంలో విస్తృతాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరం

(మిగతా 4వ పేజీలో)

## వేస్ యూనివర్సిటీ

### నాటక విద్యార్థులు నగరానికి రాక

హైదరాబాద్, మార్చి 24

అమెరికాలో వర్తమాన నాటకకళను పరిశీలిస్తున్న ఒక బృందం ప్రతినిధులు రాష్ట్ర రవాణామంత్రి శ్రీ మండుముల నర్సింగరావుగారు రామకోట్‌లోని సరోజినీదేవి హాల్ ఆవరణలో నేడు ప్రదర్శించారు.

ప్రస్తుతం భారత దేశంలో పర్యటిస్తున్న వెస్ట్ యూనివర్సిటీ థియేటర్ వారు ఈ ప్రదర్శనాన్ని ఏర్పరచారు.

ఈ సందర్భంలో శ్లిష్టంగా ప్రసంగిస్తూ శ్రీ నరసింగరావుగారు ఉభయ దేశాలకు తగినట్లుగా మంచి నిపుణులైన వ్యక్తులను ఒక దేశంనుంచి మరో దేశానికి పంపుకోవాలని అన్నారు

"ఎల్లోరా" బ్రాండ్ సిగరెట్ల ఉత్పత్తిదారులు
ది హిందూస్థాన్ టొబాకో అండ్ సిగరెట్ కం.లి.,
వారు శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకుతో తయారు చేయబడిన తమ
"స్టేట్స్‌మన్"
సిగరెట్‌ను మార్కెట్‌లో ప్రవేశపెట్టారు. నేడే చవిచూడండి!
ప్యాకెట్ ఖరీదు 30 నయాపైసలు లేక 5 అణాలు

## జర్నలిస్టుల వేతనాలపై సుప్రీంకోర్టు తీర్పు

### అనంతర కార్యక్రమాన్ని గూర్చి లోక్‌సభలో కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 24

వేతనాల సంఘం నిర్ణయాలు చట్ట విరుద్ధమైనవని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినఅనంతరం ఏర్పడిన పరిస్థితిని పునస్కరించుకొని ప్రభుత్వం ఇటు వర్కింగ్ జర్నలిస్టులు, పత్రికల యజమానులకు సంబంధించిన సంస్థల ప్రతినిధులతో ప్రస్తుతం వారి అభిప్రాయాలు ఏమిటో తెలుసుకొనటానికి ప్రయత్నాలు సాగిస్తున్నదని కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ నేడు లోక్ సభలో అన్నారు.

ఈ విషయంపై ఇక ముందట ఎటువంటి చర్యలు తీసుకోవేది నిర్ధారించుటానికి కోవటానికి ముందు పై సంస్థల ప్రతినిధులతో చర్చలు జరపాలని ప్రభుత్వం సంకల్పించుకొన్నదనీ ఆయన వివరించారు.

శ్రీ ఫిరోజ్ గాంధీ: వేతనాల సంఘంవారు ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినప్పటికీ కొన్ని పత్రికలవారు లాభనష్టాల పట్టికలు, తదితర ఆర్థిక సమాచారాన్ని అందజేయటం ఎగవేసిన మాటనిజమేనా? ఒక వేళ రెండవ వేతనాల సంఘం నియమింపబడిన సందర్భంలో పత్రికలవారు అటువంటి పైఖరి అవలంబించకుండా ప్రభుత్వం ఎటువంటి చర్యలు గైకొనదల్చుకొన్నది?

శ్రీ అబిద్ అలీ: ఈ విషయంలో కొన్ని పత్రికలవారు నిస్పృహగా వ్యవహరించినమాట నిజమే. ఇట్టి సందర్భాలలో ముందు ముందు ఎటువంటి చర్యలు తీసుకోవల్సినదీ తప్పనిసరిగా ఆలోచిస్తాం.

శ్రీ ఫిరోజ్‌గాంధీ: వేతనాల సంఘానికి పత్రికలవారు సమర్పించిన లాభనష్టాల పట్టికలలో కొన్ని కేవలం తప్పుడులెక్కలతో కూడుకొని ఉన్నట్టు సుప్రీంకోర్టువారు తమ తీర్పులో

శ్రీ అబిద్ అలీ: కోర్టు సుప్రీం కోర్టుతీర్పులో అ విధంగానే ఉన్నది

శ్రీ ఫిరోజ్‌గాంధీ: వేతనాల సంఘానికి లాభనష్టాల పట్టికలను అందజేయటంలో కొన్ని పత్రికలవారు తమ కర్తవ్యాన్ని చెల్లించనప్పుడు ఆర్థిక స్తోమతును సంబంధించి వర్కింగ్ జర్నలిస్టుల చట్టంలోని 9 వ సెక్షన్ నిబంధనలను పాటించటానికి వేతనాల సంఘానికి ఎలా సాధ్యమౌతుందో వివరించగలరా?

శ్రీ అబిద్ అలీ: ఉభయ వర్గాలకు సంబంధించిన ప్రతినిధులతో చర్చించేటప్పుడు ఈ విషయాలన్నీ తప్పనిసరిగా ఆలోచించబడతాయి.

శ్రీ డి. సి. శర్మ: రెండవ వేతనాల సంఘాన్ని ఎప్పుడో ఏర్పాటుచేస్తారు?

శ్రీ అబిద్ అలీ: ప్రస్తుతానికి అటువంటి ప్రసక్తిలేదు. కార్యక్రమాన్ని నిర్ణయించుకోవటానికి ముందు ఉభయవర్గాల అభిప్రాయాలను తెలుసుకొంటున్నాం

(మిగతా 4వ పేజీలో)

విళంబినామ సంవత్సరం
మంగళవారం, మార్చి 25, 1958
చైత్ర శుద్ధ పంచమి
పంచమి రా॥ 8-44
కృత్తిక రా॥ 9-24
వర్జ్యం ఉ॥ 7-24 దు॥ 9-17 వ॥

ఆంధ్ర జనత

మంగళవారం, మార్చి 25, 1958

# భూసంస్కరణలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు వెల్లడించిన భూసంస్కరణల శాసనం వివరాలను అభ్యుదయ వాదులు అంతా హర్షిస్తారనే మా విశ్వాసం.

తలపెట్టినపనిని పూర్తిగా సాధించేటంతవరకు నిద్రపోని కార్యదీక్షాపరుడు శ్రీ వెంకటరావుగారు. పార్టీ ఆదేశాలకు అనుగుణ్యంగా శీఘ్రగతిని శాసనాలను రూపొందించి అమలు పరచటం విషయంలో శ్రీ వెంకటరావుగారిదే అగ్రతాంబూలం. పైగా, రెవెన్యూ వ్యవహారాలు ఆయనకు తెలిసినంతగా ఆంధ్రప్రదేశ్‌లో మరెవ్వరికీ తెలియవు. రెవెన్యూ వ్యవహారాల నిర్వహణ విషయంలో ఆయనకు గల సమర్థత, కష్టపడి పండించే రైతుపట్ల ఆయనకు గల సానుభూతి, అభిమానం జమీందారీలను, ఈనాములను రద్దు చేసిన సందర్భంలో పూర్తిగా వెల్లడైనవి. ఇప్పుడు తలపెట్టబడిన చరిత్రాత్మక శాసన కార్యక్రమాన్నికూడా శ్రీ వెంకటరావుగారు జయప్రదంగా నిర్వహించగలరనటంలో సందేహం లేదు.

"దున్నేవానిదే భూమి" అన్న నినాదం ఈనాటిది కాదు. ఈ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఏనాడో అంగీకరించినది. అయితే, భూమిపై వివిధ వర్గాలకుగల హక్కులను సాంఘిక న్యాయ సూత్రాలకు అనుగుణ్యంగా క్రమబద్ధం చేయటం అన్నది అనేక సాధక బాధకాలతో కూడుకొన్న సమస్య. అందు చేతనే ఈ సూత్రం ఆధారంగా తలపెట్టబడిన కార్యక్రమం ఇప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉన్నది. పోగా, సోషలిస్టు సూత్రాల ప్రకారం సమాజాన్ని పునర్నిర్మించాలన్నలక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ఆమోదించటం వలన భూసంస్కరణల్ల కార్యక్రమం విప్లవాత్మకమైన ఒక వినూత్న రూపం ధరిస్తున్నది. దేశంలో సంపదను ఏ కొద్దిమందో తమ గుప్పిట్లో పెట్టుకొనకుండా అది సాధ్యమైనంతవరకు అందరికీ సర్వసమానంగా పంపకం అయ్యేటట్లు చూడటమే సోషలిస్టు సిద్ధాంత సారాంశం. సంపద ఉత్పత్తికి ఆధారభూతమైన అస్తిని పరిమితం చేయటం ద్వారా ఆదాయాలలోని హెచ్చుతగ్గులను తొలగించటం అనే బృహత్తర కార్యక్రమంలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూసంస్కరణలు మొదటి మెట్టు అని నిస్సందేహంగా చెప్పవచ్చును. ఇట్టి సంస్కరణాలను ప్రవేశపెట్టనున్నప్పుడు ధనిక వర్గాలవారు ఏదో ఒక సాకుతో అభ్యంతరాలు లేవదీయటం పరిపాటే. ఇతర రంగాలలో ఆదాయాన్ని పరిమితం చేయకుండా భూమికి గరిష్ఠ పరిమితి నిర్ణయించటం అన్యాయమని భూస్వాములు అంటున్నారు. అయితే, ఇది కేవలం ఎత్తిపొడుపు మాటేగాని, సహేతుకమైన వాదం కాదని ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. అన్ని రంగాలలో ఒక్కపెట్టున ఒకేసారి ఆదాయాలను పరిమితం చెయ్యటం సాధ్యం కానిపని. పైగా, "పిడుక్కి, బియ్యానికి ఒకే మంత్రం" అంటే చెల్లదు. ఇదిగాక, ఒక రంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణల యొక్క విశిష్టత ఇతర రంగాలలో దానిని ప్రవేశపెట్టడం, ప్రవేశపెట్టకపోవడంపై ఆధారపడి ఉండదు. దేశజనాభాలో హెచ్చుమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు కనుక, ఆదాయాలను పరిమితం చేయటం అనే కార్యక్రమాన్ని ఈ రంగంలో మొట్టమొదట అమలు జరపటం విధిగా జరుగవలసిన పని. ఇట్టి విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని సాహసవంతంగా తలపెట్టినందుకు సంజీవరెడ్డిగారి మంత్రివర్గాన్ని, చట్టాన్ని కట్టుదిట్టంగా ఉండేటట్లు చూడటంలో శ్రద్ధ వహించిన రెవెన్యూమంత్రిని మేము అభినందిస్తున్నాం.

## పాకిస్తాన్ దుస్థితి

### ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా వర్ణన

కరాచీ, మార్చి 23

తమ్మెదురొంకొంటున్నసమస్యలను పరిష్కరించాలనందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా తన దేశస్థులను ఈ రోజున తీవ్రంగా విమర్శించారు.

రిపబ్లిక్ దిన సందర్భాన పాకిస్తాన్ రేడియో నుండి ప్రసంగిస్తూ రిపబ్లిక్ అయిన నాటినుండి పాకిస్తాన్‌ను ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దగ్గర పడలేదని ఇస్కందర్ మీర్జా అన్నారు. 'అతి ప్రధానమైన కాశ్మీరు సమస్య పరిష్కారం కాలేదు. ఆహార సమస్య ఇంకా గడ్డుగానే ఉన్నది. జన సామాన్యము యొక్క ఆర్థిక భారం క్రమేపీ హెచ్చింది. జీవిత వ్యయం ఇంకా హెచ్చింది. శాంతి భద్రతా స్థితి అధ్వాన్నంగా ఉన్నది. సామాన్య పరిపాలన దుర్బలమైంది. లంచగొండితనము మున్నగు నీతిబాహ్యములైన పనులు ఇటీవల తగ్గినప్పటికీ అరికట్టబడలేదు. రాష్ట్రాధ్యక్షుడనే విషజ్వాలలు అవిరామంగా తమ పని సాగిస్తున్నవి. పార్టీ రాజకీయాలు కల్మష భూయిష్టంగా ఉన్నవి. ఒకానొక పార్టీలో చేరిఉన్నవారు దానికే ద్రోహం తలపెట్టుకున్నారు. ఘడియ ఘడియకు పార్టీ మార్చుకొంటున్నారు అసంగతంగా ప్రవర్తిస్తున్నారు. సేవకంటె వారు సర్వదా స్వార్థమునే ముఖ్యంగా ఎంచుతున్నారు. ఎలాగైనా నేరేడుబ్బు సంపాదించాలనే కాంక్ష లాభం పొందాలనే వాంఛ, అధికారం హస్తగతం చేసుకోవాలనే కాంక్ష వారిని ఆవేశించి ఉన్నవి' అని ఇస్కందర్ మీర్జా అన్నారు.

విద్యా విజ్ఞాన శోభితులైన వారిని ఉద్దేశించి ఇస్కందర్ మీర్జా మాట్లాడుతూ, ఈ కుళ్లును తొలగించడానికి మీరు కొద్దిగానో గొప్పగానో ఏమి చేశారు? అని ప్రశ్నించారు.

పాకిస్తాన్‌లో సంపూర్ణమైన స్వాతంత్ర్యం ఉన్నదని చెప్పుతూ ఆయన ఇలా అన్నారు: "రాజకీయాలలో ఇక్కడ సంపూర్ణమైన స్వేచ్ఛ, నిర్నిబంధమైన స్వేచ్ఛ ఉన్నది మితిమీరిన స్వేచ్ఛ, నేరంగా పరిగణింపబడదగినంత స్వేచ్ఛ ఉన్నది. ఇలా ఎందుకంటున్నానంటే, పవిత్ర వాగ్దానాలను కాకులపాలుచేసే స్వేచ్ఛ, ఘడియఘడియకూ పార్టీరంగు మార్చే స్వేచ్ఛ ఇక్కడ ఉన్నది. ప్రతిభావంతులు పోటీ చేసి పెద్ద ఉద్యోగాలలో చేరేఅవకాశంఇక్కడ ఉన్నది. ప్రతికలకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉన్నది ఉపన్యాసాలలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడే స్వేచ్ఛ ఉన్నది. ఇది మితిమీరిన స్వేచ్ఛ అని చెప్పవచ్చు. న్యాయస్థానాలకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉన్నది. ఇట్టి దేశాలలో ప్రజలు పడక కుర్చీలలో కూర్చుని కేవలమూ విమర్శలతో కాలం గడుపుతున్నారంటే అది ఎవరి తప్పిందం" అని పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా ఉపన్యసించారు.

# "ఆక్ట్రాయ్ పన్ను తగ్గించాలి"

## నగర వర్తక సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 23

ఆక్ట్రాయ్ పన్నులను తగ్గించాలని కోరే సమగ్ర తీర్మానాన్ని హైదరాబాద్ వర్తక సంఘంవారు ఇటీవల ఆమోదించారు. జంట నగరాలమునిసిపల్ కమిటీలు ఆమోదించిన తక్కువ రేట్ల షెడ్యూలును మునిసిపల్ అధికారులు అమలు చేయాలని తీర్మానం కోరుతున్నది. నమూనా షెడ్యూలును సంఘంవారు ఖండించారు. ఈ నమూనా షెడ్యూలు వల్ల నగర వర్తకానికి దెబ్బతగులుతుందని తీర్మానం చెప్పుతున్నది.

ఈ అంశాలు పొందు పరచబడిన ఒకలేఖ జంటనగరాల కార్పొరేషన్లకు పంపబడినది.

ఇప్పుడు ఆక్ట్రాయ్ పన్ను విధించబడుతున్న సరుకులపైనా, ముఖ్యంగా దిగుమతులు హెచ్చుగా ఉన్న వస్తువులపైనా పన్ను హెచ్చుగా ఉండడం వల్లనే సరుకులు ఆక్ట్రాయ్ పన్ను లేని ప్రదేశాలకు మరల్చడం సంభవిస్తున్నదని, అది పన్నుల ఎగవేతకు ప్రోత్సాహం కలిగిస్తున్నదనీ, ఖజానాకు నష్టంకలుగుతున్నదనీ; నగర వర్తకులకు విశేషంగా నష్టం కలుగుతున్నదనీ హైదరాబాద్ వర్తక సంఘం ప్రతినిధి ఒకరు తెలిపారు కనుక దాదాపు అన్ని సరుకులనూ ఆవరించే నమూనా షెడ్యూలును అమలుపరచడం వల్ల కలిగే ప్రమాదాన్ని అధికారుల దృష్టికి తీసుకొని రావడం అవసరం. ఇప్పుడు జంటనగరాలలోనికి వస్తున్న సరుకులలో విశేష భాగం తెలంగాణానుండి వస్తున్నవి. ఈ వ్యాపారమంతా నాశనమైపోతుంది. ప్రస్తుత పన్ను రేట్లను తగ్గిస్తామనీ, కొత్త సరుకులను చేర్చమనీ అనేకసార్లు చేసిన వాగ్దానాన్ని మునిసిపాలిటీ భగ్నంచేస్తున్నదనే భావం వర్తక వర్గాలలో ప్రబలిఉన్నది. ఇట్టి భావం వగరాభివృద్ధికి, నగర ప్రజల అభివృద్ధికి ఎంతమాత్రమూ తోడ్పడజాలదు అని ఆయనఅన్నారు.

## విప్లవకారులకు ఆయుధాల సరఫరా

### పొరుగురాజ్యాలకు ఇండోనీషియా ప్రధాని విజ్ఞప్తి

సింగపూర్, మార్చి 22

విప్లవకారులకు ఆయుధాలను అమ్మవద్దని పొరుగురాజ్యాలకు ఇండోనీషియా ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ఒక పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించాడని పి.ఐ.ఎ. వార్తాసంస్థ ప్రకటించింది.

సింగపూర్ దక్షిణ ప్రాంతంలోనున్న "రియో" ద్వీపాలపై సెంట్రల్ సుమత్రా విప్లవకారులు జల యుద్ధం ప్రారంభించటానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఒక విప్లవప్రభుత్వ గూఢచారి తెలియపరచినట్లు "టైగర్ స్టాండర్డ్" ప్రకటించింది.

గత వారం ప్రభుత్వం ఆక్రమించుకొన్న మెదన్‌పైనా, రియోద్వీపాలపైనా ఒకేసారి పోరాటం ప్రారంభించబడుతుందని గూడా "టైగర్ బ్రాండ్" ప్రకటించింది.

## నాసర్ హత్యకు సౌదీరాజు జరిపించిన కుట్ర

### వచ్చే నెలలో విచారణ

లండన్, మార్చి 24

అధ్యక్షుడు నాసర్‌ను హత్యచేయటానికిగాను సౌదీ అరేబియా పన్నిన కుట్రలో భాగస్వామ్యం ఉందన్న అభియోగం క్రింద సౌదీ రాజు మామగారైన అసాద్ ఇబ్రహీమ్, అతని సోదరుడు ఖలీద్ ఇరువురిపై చేయబడిన ఆరోపణలపై ఏప్రిల్ రెండవ భాగంలో ఒక ఉన్నత సైనికకోర్టు విచారణ జరుపుతుందని కైరో రేడియో నిన్న రాత్రి ప్రకటించినది. విచారణ ముద్దాయిల పరోక్షంలో జరుగుతుందట.

ఈ కుట్ర విషయంపై దర్యాప్తు జరుపుతున్న కర్నల్ యూసఫ్ షాకా డెమాస్కస్‌లో చేసిన ఒక ప్రకటనను ఉదహరించి కైరో రేడియోపై విధంగా ప్రకటించినది. శిక్ష వివరాలు తర్వాత ఏడురోజులలో ప్రకటించబడతాయట నిందితులు ఇరువురు ప్రస్తుతం సిరియాలోనే కలరు. విచారణవారి పరోక్షంలోనే జరుపుతారు.

సిరియా సైనిక గూఢచారి అధిపతి కర్నల్ అబ్దుల్‌హామిద్ సెర్రాజ్ మార్చి 5 వ తేదీన డెమాస్కస్‌లో చేసిన ఒక ప్రకటనలో సౌదీరాజు మామగారైన అసాద్ ఇబ్రహీమ్, ఈ కుట్రలో మధ్యవర్తిగా పనిచేశాడని ఆరోపించాడు

నాసర్‌ను హత్యచేసి, అరబ్ రిపబ్లిక్‌ను పడగొట్టినట్లయితే సౌదీరాజు ప్రతినిధులు తనకు 1,900,000పౌండ్లులంచం ఇచ్చారని, అసాద్ ఇబ్రహీమ్ ఈ సందర్భంలో వారికీ, తనకీ మధ్యవర్తిగా పనిచేశాడని కర్నల్ సెర్రాజ్ అన్నాడు.

కుట్ర దిగ్విజయంగా సాగినట్లయితే సిరియా అధ్యక్ష పదవితోపాటు మరో 20 మిలియన్ల స్టెర్లింగ్ ద్రవ్యంనగదు రూపంలో బహుమతి ఇవ్వబడుతుందని అసాద్ ఇబ్రహీమ్ కుమారుడైన ఖలీద్‌సౌదీ రాజు తరఫున తనతో బేరాలు సాగించాడని కూడా సెర్రాజ్ అన్నాడు.

ఐతే వారి బేరాలేమి ఫలించలేదు. కుట్ర వ్యవహారమంతా బైటపెట్టి తాను లంచంగా తీసుకున్న డబ్బును అరబ్ రిపబ్లిక్‌లో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తమై ప్రభుత్వానికి అందజేశానట్టు సెర్రాజ్ వెల్లడించాడు.

కేసు విచారణ సమయంలో సెర్రాజ్ బాడా మరికొందరితోపాటు సాక్షిగా పిలవబడతాడు. మిగిలిన సాక్షులలో ఇద్దరు సైనిక అధికారులు, డెమాస్కస్‌లోని అరబ్ బ్యాంకు అసిస్టెంటు, ఒక పార్లమెంటరీ డిప్యూటీ ఉంటారు కర్నల్ సెర్రాజ్ ప్రస్తుతం సిరియా అంతరంగిక వ్యవహారాల మంత్రిగా ఉంటున్నాడు.

## నాగార్జున కొండ చిత్రం

బొంబాయి, మార్చి 23

ఆంధ్రప్రదేశ్‌లో 2,000 సంవత్సరాల క్రింద వర్ధిల్లిన నాగరకత ఫిల్ముస్టుడియో వారు తయారు చేసిన నాగార్జునకొండ అని వార్తా చిత్రంలో పొందుపరచబడింది. ఆచార్య నాగార్జుని పేరు పెట్టబడిన నాగార్జునకొండ బౌద్ధతంలోని చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక, మతపరమైన విశేషాలు ఈ చిత్రంలో సవివరంగా యివ్వబడ్డాయి.

# ధ్వని - ప్రతిధ్వని

"హెచిమంచి"

పొరుగువానికి ఆంధ్రులు పెట్టిన పేరు. ఆంధ్రుల శౌర్య ప్రతాపాలు గుర్తుకూడా ఇతరులకు తెలుసు. వైరి వర్గాలను గజగజ లాడించిన ఆంధ్రవీరులను, వీరాంగనలను ఎంత మందినైనా మనం పేర్కొనగలం. అట్టి జాబితాను, "చూడు, మా తడాఖా" అన్న ధోరణిలో ప్రకటనపు పెట్టి, వినేవాడి కాళ్లు వాపి కేటట్టు చేయగల ప్రతిభకూడా మనకు లేదంత ఉన్నది. కాని, నిజం చెప్పాలంటే, భారత సైనిక దళాలలో ఆంధ్రులు చాలా అరుదు. ప్రతికా ప్రతినిధుల వర్గంతో నేను ఉత్తర హిందూదేశంలో పర్యటించినప్పుడు మమ్మల్ని కాశ్మీరులోని కొన్ని సైనిక స్థావరాలకు తీసుకువెళ్ళారు. పెద్దపెద్ద జనరల్సు మొదలుకొని మామూలు సిపాయిలవరకు ఆ స్థావరాలలో ఉన్న వారంతా మాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అయితే, మేము వివిధభాషాపత్రికలకు చెందిన వారమవటంచేత ఎవరికివారు వారి వారి భాషావర్గాలకు చెందినవారిని పట్టుకొని, తమతమ మాతృభాషలలో ముచ్చట్లు చెప్పుకొంటూ తన్మయత్వం చెందారు ఆఖరున వెళ్ళిపోయేటప్పుడు మా హావభావాలను విడిచి శాసించుచున్నారు కనుక, విద్యావంతులైన కామందులు పటాలాలు పలాలాగా మిలటరీలో చేరటానికి ప్రయత్నించవచ్చును! మిలటరీలో ఇంత మందికి ఖాళీలు లేనంటే, యుద్ధ ప్రమాదం ఉన్నదని, సైన్యాన్ని పెంచాలని పెద్ద పట్టున ఆందోళన జరపటానికి భూస్వాములు వేలకు వేలుగు ప్పెయ్యటం కూడా సంభవమే. ఉద్దండ పిండాలు మన భూస్వాములు. ఏదైనా ఒక చట్టాన్ని అమలు జరిపితే, దానినుంచి తప్పించుకొనటానికి డొంక తిరుగుడు మార్గాలు కని పెట్టడంలో మనకు గల ప్రతిభ అమోఘం. పంతం సేద్యానికి సంబంధించి శ్రీ వెంకటరావుగారు కల్పించనున్న మరో రెండు మినహాయింపులను కూడా బద్ధకరాయుళ్ళయిన కామందులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవచ్చు. ఇటు ఉద్యోగానికి భంగకరం కాని విధంగాను, అటు సేద్యానికి ప్రతిబంధకంగా ఉండేటట్టుగాను కావాలని బుద్ధిపూర్వకంగా కొంత మంది కాళ్ళు, చేతులు విరక్కొట్టుకొనటం ముమ్మాటికి సంభవం. ఈ విధంగానే, పురుషులు పట్టాలను భార్య పేరిట బదాసియ్యటం కూడా జరుగవచ్చును!

## జిల్లాకొక 'పే' ఆఫీసును నెలకొల్పాలి

### గుంటూరుజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ రోశయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 24

"ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో నాల్గుటిలోను కేంద్రప్రభుత్వం బియ్యం సేకరణ కొనసాగించ బోతున్నదని ప్రారంభంలోనాలుగు, ఐదు మాసములవరకు మాత్రమేనని చెప్పి నాల్గు జిల్లాలకు కలిపి ఒకే 'పే' ఆఫీసును విజయవాడలో పెట్టారు. పైకములకొరకు నాల్గు జిల్లాల మిల్లర్లు విజయవాడ వెళ్ళి రోజులకు రోజులు పడివుండవలసివస్తున్నందున చాల ఇబ్బందిగా యున్నది." కనుక వెంటనే కేంద్ర ప్రభుత్వంవారు జిల్లాకొక 'పే' ఆఫీసును పెట్టుంచేపర్యాటను చేయవలసని విజ్ఞప్తిచేస్తూ గుంటూరు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనచేస్తూ ఇలా వ్రాస్తున్నారు

మిల్లర్లు ప్రారంభంలోనే విడివిడిగా 'పే' ఆఫీసులు కోరవలె ననుకొన్నారు. కాని కొద్ది మాసాలేగనుక ఎలాగో ఇబ్బంది పడవచ్చునని కొని మిన్నకున్నారు. ఇపుడు చూస్తే ఈ బియ్యం సేకరణ ఇంకను కొనసాగించుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినది.

ఇకపైకూడ డబ్బుకొరకు నాలుగు జిల్లాలవారు విజయవాడయే వెళ్ళవలె నంటే మిల్లుకొక మనిషి ప్రత్యేకంగా ఈ పనికై వుండవలెను. అలా పట్టి ఈ పనికే ఒక మనిషి వుండటమంటే చాల ఖర్చుతో కూడినపని. కనుక కేంద్ర ప్రభుత్వంవారు తక్షణమే ఈ విషయంలో తగు విచారణజరిపి జిల్లాకొక 'పే' ఆఫీసును ఏర్పాటు జేయించ ప్రార్థిస్తున్నాను.

## చక్కెర ఫ్యాక్టరీలకు చెరుకు సరఫరా

### కనీస ధరల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 24

చక్కెర ఫ్యాక్టరీలకు సరఫరాచేసే చెరుకుకు 1956-57 వ మహసూలుకు కనిస ధరలు నిర్ణయించి భారతప్రభుత్వం ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ మున్నటిదినం ప్రకటించింది.

చెరుకును ఫ్యాక్టరీ గేటువద్ద అందజేస్తే మణుగుకు 1 రూపాయి 44నయా పైసలు, రైల్వే కేంద్రాలదగ్గర అందజేసినపక్షంలో మణుగుకు 1 రూపాయి 41 నయా పైసలచొప్పున ప్రాతిపదికన కనిస ధరలు నిర్ణయించబడ్డాయి.

బొంబాయి, మార్చి 23

ప్రెడ్డయూనియన్ ఉద్యమానికి సంబంధించిన వివిధ విషయాలను కార్మికులకు బోధించటానికిగాను బొంబాయి కార్మిక మంత్రిత్వ శాఖ ఒక 'అటానమస్ బోర్డును' నెలకొల్పే విషయాన్ని గూర్చి ఆలోచిస్తున్నది.

రాల క్రింద వర్ధిల్లిన నాగరకత ఫిల్ముస్టుడియో వారు తయారు చేసిన నాగార్జునకొండ అని వార్తా చిత్రంలో పొందుపరచబడింది. ఆచార్య నాగార్జుని పేరు పెటబడిన నాగార్జునకొండ బౌద్ధతంలోని చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక, మతపరమైన విశేషాలు ఈ చిత్రంలో సవివరంగా యివ్వబడ్డాయి.

## అదనపు గ్రాంటు మంజూరుపై అవకతవకలు

### పంచలాది హాస్టల్స్ మేనేజర్లకు అన్యాయం

హైదరాబాదు, మార్చి 24

నిన్న సాయంత్రం 6గంటలకు హైదరాబాదు కార్పొరేషన్ సత్రం ఆవరణంలో శ్రీ మంత్రి నరసింహం పాల్గొని మునిసిపల్ కౌన్సిలర్‌గారి అధ్యక్షతను హాస్టల్స్ మేనేజర్ల సమావేశం జరిగింది. సుమారు 100 మంది మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ జి. కృపాలినీగారు (సం॥ గో॥ జిల్లా హాస్టల్సు మేనేజర్ల యూనియన్ కార్యదర్శి) మాట్లాడుతూ హాస్టల్సు మేనేజర్ల దుస్థితిని హరిజన నాయకులు ముఖ్యంగా హరిజన శాసన సభ్యుల తనసహాయతను వివరించారు. యీ సంవత్సరం హరిజన హాస్టల్సుకు అదనపు గ్రాంట్లు పంపకం విషయంలో అవలంబించ బడిన విధానం పందలాది హాస్టల్సు మేనేజర్లకు అన్యాయం జరిగిందన్నారు. కనీసం కలక్టర్ల రిపోర్టులు, డైరెక్టరుగారి సలహాలనైనా పాటించి వట్లయితే యింత అన్యాయం జరిగి వుండెడిదికాదన్నారు. యేవో వ్యక్తిగత స్వార్థంతోను, బంధుప్రీతి, ప్రాంతీయాభిమానం, కుల ప్రమేయాలను మనసులో వుంచుకొని వ్యవహరించడం నాయకులకు మంచిది కాదన్నారు. అలాటి వారు జాతికి నిజమైన ప్రతినిధులు కారన్నారు. శ్రీ వేముల కూర్మయ్యగారు యీవిషయంలో శ్రద్ధ కలిగించుకొని, తన బంధుమిత్రులకు, కులస్థులకు (మాలదాసుళ్ళు) ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాలవారికి తన యిష్టానుసారంగా ధర్మంచేసినట్లు, 200 గ్రాంట్లు వరకు వేయించుకున్నారు. మిగతా పందలాది మేనేజర్లకు మొండి చేయి చూపించారు. వారి దృష్టిలో వీరు బడుద్దాయిలుగను, బోగస్ రాయుళ్లుగను కనిపించారేమో! అసలు సవర్ణ హిందూ సోదరుల అగచాట్లనుండి బయట పడ్డాము రా భగవంతుడా అనుకొంటే యీ మాలదాసరి నాయకులు మమ్మల్ని విరచుటలేదు. దేవుడు వరమిచ్చినా పూజారి కానీయడన్నట్లు హరిజనాభ్యుదయ కాంక్షతో ప్రభుత్వం యిచ్చుచున్న అన్ని సహాయాలను వీరు ముందుగానే గుటకాయి స్వాహా చేయుచూ, మిగతావారికి మొండి చేయి చూపించుచున్నారు. ఆయన మంత్రిగానుండగా అవలంబించిన విధానం, మరలా ప్రారంభించారు. గులాములుగా, సేవకులుగా నున్న వారికందరకు ప్రభుత్వసొమ్మును పంచిపెట్టారు తన తమ్ముళ్లు, బావలు, బావమరుదులు, తోడల్లుళ్ళు, కులస్థులు, స్నేహితులు-ఆ బానిసవారి కందరకూ-ఒక రూపాయయినా లేకుండ కలక్టరు రిపోర్టులు, డైరెక్టరు సలహాలు తోసి రాజన, అవతల మంత్రిగారిని ఒడిలో వేసికొన తన స్వంత సొమ్ముగా ఆయినదానికి, కాని దానికి గ్రాంటు వేయించి, న్యాయంగాను, ధర్మంగాను నడచుచున్న వాటికి అన్యాయం చేయడం సహించరానిదన్నారు. అందువలన నష్టపడిన సాంఘిక సేవకుల రోదనము అరణ్య రోదనముగానే మిగిలిపోయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిలాటి అవకతవకలు మన్నించనట్లయితే ప్రజాసేవకులు విశ్వాసాన్ని పోగొట్టుకొనక తప్పదని, బంధుప్రీతి, కులాభిమానం చూపునాయకుల స్వార్థపరత్వ చర్యలవలన పందలాది సాంఘిక సేవకులు శాశ్వతంగా కృంగిపోవలసి రావడం, అందువలన జాతీయ బాల, బాలికా విద్యార్థులు తిరని అగచాట్లకు గురికావలసివచ్చునన్నారు. కార్మయ్యగారు యీ సంవత్సరం పొదువుహాచేసిన యీలాటి చర్యలను దరయాపుచేయించి, అందువలన నష్టపడినజాతిని తిరిగి కోలుకొనునట్లు ప్రభుత్వం తగినచర్య తీసికోవాలన్నారు. ప్రజాస్వామికులంతా యీ అన్యాయాలను ప్రభుత్వదృష్టికితెచ్చి న్యాయం జరిగేవరకు నిదురించరాదన్నారు. శ్రీ విద్యాధారావు, కమలాదేవి, కృపాదానం, నాగభూషణం, గంటా విరాస్వామి మొదలగువారు ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని న్యాయం జరిపించాలని ఉద్బోధించారు.

శ్రీ వేముల కూర్మయ్యగారుఆంధ్రప్రదేశంలోగల హాస్టల్సు మేనేజర్లకందరకు ప్రతినిధికాదని, ఆయన వ్యక్తిగత లాభాలకు మిగతావారి నందరిని బలిచేయరాదని, ఆంధ్రప్రదేశ్ హాస్టల్సు మేనేజర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. మూర్తిగారితో సంప్రదించి తరవాత ప్రభుత్వం, బాధ్యతగలవారు తనకు భయం కొలుపుచున్నప్పటికీ ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ మొరార్జీ దేశాయి మున్నగు వారితో అవకాశం తనకు కలిసి పని చేసే అవకాశం తనకు ఉత్సాహము, సంతోషమూ కలిగిస్తున్నవని అన్నారు. దారిద్ర్యమును, లేమిని భారత దేశంనుంచి వారద్రోలడానికి

(మిగతా 4వ పేజీలో)

తీర్మానం ఆమోదించబడింది.

శ్రీ ఎమ్. నరసింహం మూర్తిగారి అభినందనాలతో సమావేశం రాత్రి 8 గంటలకు ముగిసింది.

## శ్రీ గోపాలరెడ్డి ప్రశస్త సేవ

### విద్యానగర్ పీడ్కోలు సభలో ప్రశంసలు

హైద్రాబాద్, మార్చి 24

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రిగా నియమించబడిన డా॥ పట్టాభి గోపాలరెడ్డిగారి పీడ్కోలు సభ విద్యానగర్ సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశ సమితి కార్యాలయంలో మార్చి 22 వ తేదీన జరిగింది. డా॥ గోపాలరెడ్డిగారు సమితి అధ్యక్షుడవడంవల్ల వారిని గౌరవించి, తమ సంస్థకు వారు చేసిన ప్రశస్త సేవకు కృతజ్ఞత వెల్లడించడానికిగాను ఈ సభ జరిపారు

విద్యానగర సంగీత పాఠశాలలో చదివే పిల్లల సంగీతంతో సభ ప్రారంభమైంది. పర్యవేక్షణ శ్రీ ఎం. హనుమంతరావు పంతులుగారు అధ్యక్షత వహిస్తూ అనేక ఘన కార్యాలు సాధించిన డా॥ గోపాలరెడ్డిగారికి జోహారు లర్పించారు. హైదరాబాదులో ఉన్న కొద్ది కాలంలో పరిపాలకుడుగా విజయం పొందడంమాత్రమేగాక సారస్వత, సాంస్కృత విషయాల్లో తీసుకున్న శ్రద్ధావిశేషంవల్లగూడా శ్రీ గోపాలరెడ్డి ప్రజలకు ఎలా ప్రేమాస్పదులైనారో శ్రీ హనుమంతరావు పంతులుగారు వివరించారు.

### సమితికి డా॥ రెడ్డిసేవ

సమితికి డా॥ గోపాలరెడ్డిచేసిన ప్రశస్తసేవను సమితి కార్యదర్శి శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు ప్రస్తుతించారు. 1951 సెప్టెంబరులో సమితి అధ్యక్షుడైన వెంటనే డా॥ గోపాలరెడ్డి సమితి ఆర్థికస్థితిని బాగుచేయడానికి చర్యలు తీసుకున్నారనీ, ముఖ్యంగా ఆయనకృషివల్లనూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారల సహకార సానుభూతులవల్లనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమితికి ఉదారంగా గ్రాంటు మంజూరుచేసిందని శ్రీ లక్ష్మీరంజనం అన్నారు. నాలుగేళ్ళవరకు సంవత్సరానికి రూ. 1,25,000 సమితి ప్రజలనుంచి విరాళాలుగా పోగుచేయగలిగితే, ఇందువల్ల సమితికి ప్రభుత్వంనుంచి నాలుగేళ్ళవరకు సాలుకు రూ. 25,000 లభిస్తవి. ఈ పథకంకింద 1957-58 కి ప్రభుత్వంనుంచి 15 వేల రూపాయలు లభించాయనీ, సింగరేణి కాలరీస్‌వారు సమితికి రూ. 1,500 విరాళం ఇచ్చారని కార్యదర్శి తెలిపారు. కేంద్రప్రభుత్వంనుంచి కూడా ఉదారంగా గ్రాంటు ఇప్పించాలని కార్యదర్శి డా॥గోపాలరెడ్డిగారిని అభ్యర్థించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎమ్. ఏ. తెలుగు విద్యార్థుల అభివృద్ధిలో డా॥ రెడ్డితీసుకున్న శ్రద్ధను శ్రీ లక్ష్మీరంజనం వివరించి, ఈ సంవత్సరం ఎమ్. ఏ. ఫైనల్ విద్యార్థులు ఆంధ్ర మహాభారతంపై ప్రశస్తములైన గోష్ఠ్యుపన్యాసాలు ఇవ్వడానికి ఇది కారణభూతమైందనిఅన్నారు. ఈ ఉపన్యాసాలను డా॥ రెడ్డి ప్రారంభించడం మాత్రమేగాక విజయనగరం చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానంలో ఉండిన అష్టదిగ్గజాలపై మరొక ఉపన్యాసావళిని యేర్పాటు చేసే కృషిలో తెలుగు యూనియనుకు తోడ్పడ్డారని అన్నారు.

ఆంధ్ర రచయితల సంఘమూ, విద్యానగర సంఘము, సంగీత పాఠశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు విద్యార్థి సమితి, ఇస్లామిక్ విజ్ఞాన సమితి, శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్

## రైలు నుండి జారిపోయిన పరీక్షా సమాధాన పత్రాలు

### తిరిగి దొరికినవైనం

కార్నాల్, మార్చి 22

నిన్న ఎలాగో రైలులో నుంచి జారి కనబడకుండా పోయిన పంజాబు విశ్వవిద్యాలయ మెట్రిక్యులేషన్ సమాధాన పత్రాలు గల 5 మూటలు పెహోయిలో పండార్పి రైల్వేస్టేషన్ల మధ్య రైలు కట్టమీద చెక్కు చెదరకుండా కనిపించాయి.

ఈ 5 మూటాలూ రోటక్ నుంచి కురుక్షేత్ర మునకు పంపబడినవనీ, ఎలాగో అవి రైలులోనుంచి క్రిందపడిపోయినవని తెలుస్తున్నది. అరికనబడకపోగా గార్డు కార్నాల్ రైల్వే పోలీసులకు రిపోర్టు చేశాడు. వెంటనే పోలీసులు వాటి కోసం రైలు కట్టమీద వెతకగా అవి కట్ట మీద చెక్కు చెదరకుండా పడి ఉన్నవి.

## విద్యార్థుల సమ్మె ప్రవృత్తి

అంబాలా, మార్చి 23

విద్యార్థులు సమ్మెలకుపూనుకోవటం అనే చర్యలను రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ ఈరోజున ఇక్కడ ఒక స్థానిక కళాశాల స్నాతకోత్సవ సందర్భంలో ఖండించారు

పరీక్షాప్రశ్నాలు కష్టంగా ఉన్నాయన్న కారణంపై విద్యార్థులు సమ్మెకు పూనుకోవటం అన్నది భారతదేశంలో తప్ప మరెక్కడా జరగలేదని ఆయన అన్నారు

ప్రత్యేకమైన ఈ వింత ప్రవృత్తిని ప్రపంచ విద్యార్థి లోకంలో ఎక్కడా చూడలేదని శ్రీ మీనన్ అన్నారు.

14 వ వారం!
ఎ.వి.ఎమ్. వారి
భాభి
ప్రభాత్
హైదరాబాద్
అటల సమయాలు:
6-15, 9-30
కర్ణాటక్ రిలీజ్ —
(Trupix)

## హెచ్. ఎస్. సి. పరీక్ష హాల్ టిక్కెట్లు

హైదరాబాదు, మార్చి 22

మార్చి 31వ తేదీన ప్రారంభమయ్యే హెచ్. ఎస్. సి. పరీక్షకు కూర్చునే విద్యార్థుల హాల్ టిక్కెటు ప్రధానోపాధ్యాయుల ద్వారా వారి దరఖాస్తులు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డుకు అందజేయబడినవో ఆ పాఠశాలలకు పంపబడినవనీ, అభ్యర్థులు ఆ సంస్థలనుండి తమ హాల్ టిక్కెట్లు పుచ్చుకోవచ్చుననీ పత్రికా ప్రకటన తెలుపుతున్నది. ——

## ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు

### ఏప్రిల్ 16 వ తేదీన రాష్ట్రపతిచే బహూకరణ

న్యూఢిల్లీ, మార్చి 22

ఈ సంవత్సరం ఉత్తమంగా నిర్ణయించబడిన చిత్రాలకు ఏప్రిల్ 16 వ తేదీన ఢిల్లీలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ బహుమతులు పంచిపెడతారు

ఈ సంవత్సరం పోటీలో 66 చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. నాలుగు సంవత్సరాల క్రితం ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు ఏర్పాటు చేయబడినవి. ఈ నాలుగు సంవత్సరాలలోనూ ఈ సంవత్సరం పోటీలో పాల్గొన్న చిత్రాల సంఖ్యే పెద్దది.

వార్తాచిత్రాలకు, పిల్లల చిత్రాలకు, సాధారణ చిత్రాలకు ఒక్కొక్కరకం చిత్రానికి అంటే వార్తా చిత్రాలకు, పిల్లల చిత్రాలకు సాధారణ చిత్రాలకు, రెండేసి బహుమతులుంటాయి. మొట్టమొదటి సారిగా బహుమతులు ఈ సంవత్సరం ధన రూపంలో ఇవ్వబడుతున్నవి.

## సిమెంటు ప్యాకింగు ఛార్జీలు

న్యూఢిల్లీ, మార్చి 21

సిమెంటు ప్యాకింగు ఛార్జీలు ప్యాకింగు పరికరాల కనిష్ట గరిష్ట ధరల పగటు పైన ప్రతిపాదానికి నిర్ణయించబడతాయని భారత ప్రభుత్వం 1954 మార్చి 27 వ తేదీన ప్రకటించినదనీ, యీ ఛార్జీలు అంతకు ముందు 9 నెలలలోను ఒక్కొక్క వారంలోని ప్యాకింగు పరికరాల ధరలు, దానిపైన టన్నుకు 1 25 రూపాయలు కలిసి యీ ధరలు నిర్ణయించబడతాయనీ, అరికట్టా పస్తుత పాదానికి ప్యాకింగు ఛార్జీలు టన్నుకు 18 64 రూపాయలు నిర్ణయించబడినవనీ కేంద్ర వాణిజ్య పరిశ్రమిక మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటన చేసింది.

1958 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ముదలయ్యే పాదానికి టన్నుకు 13 28 రూపాయలు నిర్ణయించబడినవనీ, యీ కొత్త ఛార్జీలు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ జేయడమైనదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

7వ సంయుక్తవారం!
నందీ పిక్చర్స్ వారి
శ్రీ కృష్ణ గారడి
(అనగా భీమార్జున గర్వభంగం)
రాజేశ్వర్ సికింద్రాబాద్
— ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్ —
(Trupix)

నేడే చూడండి! నేడే చూడండి!!
పొన్నలూరు బదర్స్ వారి
భాగ్యరేఖ
జమున, ఎన్. టి. రామారావు, జానకి, రేలంగి
రామేశ్వర్—మీర్జాలగూడ (లాలాగూడ)
నేడు 2 ఆటలు: 6—00, 9—30
(Cima) — పూర్ణా రిలీజ్ —

జయప్రదమైన 4వ సంయుక్త వారం
అశోక పిక్చర్సు వారి
భూలోకరంభ
తారాగణం: అంజలి, జమునీగణేశన్, రేలంగి, రాజసులోచన, చదం, ముక్కామల, ఇ. వి. సరోజ
ప్యారడైజ్ సికింద్రాబాద్ | సాగర్ హైదరాబాద్ | రామా వరంగల్
నేడు 2 ఆటలు: 6, 9-45
(Trupix) — చమియా రిలీజ్ —

## ప్రభుత్వ కుటుంబ నియంత్రణ కార్యక్రమం

### వచ్చే సంవత్సరానికి రూ. 46 లక్షల కేటాయింపు

బొంబాయి, మార్చి 23

ప్రభుత్వ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు చేయడానికి చాలా రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ బోర్డులు స్థాపించబడినవనీ, కుటుంబ నియంత్రణాధికారులు నియమించబడినారనీ కేంద్రప్రభుత్వఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఈరోజున ఇక్కడ ప్రకటించారు

ఈ కార్యక్రమానికిగాను 1956-57లో 25 లక్షల రూపాయలు, 1958-59 లో 46 లక్షల రూపాయలు కేటాయించబడినవని ఆయన తెలిపారు.

మంత్రి కుటుంబ నియంత్రణబోర్డు చతుర్థ సమావేశాన్ని ప్రారంభిస్తూ కుటుంబ నియంత్రణ విషయమైవిషయజాలాన్ని సేకరించడానికీనీ, కాన్పులు విశేషంగా ఉండడానికి హేతుభూతమైన సాంఘిక- ఆర్థిక పరిస్థితులను గూర్చి, ఈ పథకాన్ని అమలు చేసిన ప్రాంతాలలో జననసంఖ్యలను గూర్చి విషయ జాలం సేకరించడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అన్నారు 'గత అనేక యుగాల్లో మానవకోటి అనేక విషమపరిస్థితులను జయప్రదంగా ఎదుర్కొన్నది ఇప్పుడు భారతదేశం అతి విషమమైన జనాభా పెరుగుదల సమస్యను యెదుర్కొంటున్నది ప్రపంచంలో బహుకొద్ది దేశాలు మాత్రమే ఇట్టి సమస్యను యెదుర్కొంటున్నవి. మన దేశానికి మనం సుఖ సమృద్ధులు చేకూర్చాలంటే మన సాధన సంపత్తిని అభివృద్ధి చేసుకోవాలి. జనాభాను అదుపులో పెట్టాలి' అని మంత్రి వివరించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు కేవలము వైద్యకమైనవిగా ఉండాలనీ, మన సాంఘిక, సాంస్కృతిక విలువలకు భంగం కలుగనివ్వకూడదనీ మంత్రి అన్నారు.

## క్రిమినల్ లా సవరణ చట్టం వివరాలు

హైదరాబాద్, మార్చి 22

పార్లమెంటు ఆమోదించిన క్రిమినల్ లా సవరణ చట్టానికి రాష్ట్రపతి అనుమతి లభించింది. 1958 ఫిబ్రవరి 28 వ తేదీగల ఇండియా అసాధారణ గెజెట్ లో యీ చట్టం ప్రకటించబడింది. ఈ చట్టం యీ వారం ఆంధ్రప్రదేశ్ గెజెట్ లో ప్రకటింపబడగలదు ఈ చట్టం ద్వారా చేయబడిన సవరణల స్వరూప వివరాలు:

ఎ. 'పబ్లిక్ సర్వెంట్' అనే పదానికి గల నిర్వచనం, స్థానిక సంస్థలు, చట్టబద్ధమైన కార్పొరేషన్లు, ప్రభుత్వ కంపెనీలలో ఉద్యోగులకు కూడా వర్తించునట్లు విస్తృతం చేయబడినది. ఇక మీదవారు కూడా 1947 సం. పు అవినీతి నిర్మూలన చట్టం, ఇంకా ఇతర క్రిమినల్ చట్టాల పరిధిలోనికి వస్తారు

బి. అవినీతి నిర్మూలన చట్టంలోని 5వ సెక్షన్ క్రింద క్రిమినల్ దుష్ప్రవర్తన నేరానికి ఒక సంవత్సరానికి తగ్గకుండా జైలుశిక్ష విధించబడగలదు. అంతకు తక్కువ శిక్ష విధించాలని ఏకారణం చేతనైనా కోర్టు భావిస్తే, సదరు కారణం వ్రాత మూలకంగా తెలియపరచవలెను.

సి. అట్టి సందర్భాలలో విధించే జుల్మానా మొత్తం, ఋజువైన లేక భావించబడిన అవినీతి ధన లాభాలకు తగినట్లుగా విధించబడగలదు

డి. లంచం ఇచ్చినవాడు లంచం తీసుకున్నవారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పిన సందర్భంలో అట్టి సాక్షి లంచం ఇచ్చినందుకు ప్రాసిక్యూట్ చేయబడదు.

ఇ: కొంత వరకు విచారణ జరిగినా, ఇంకొక స్పెషల్ జడ్జివద్దకు విచారణకు వెళ్ళినా తిరిగి కొత్తగా విచారణ ప్రారంభించాలని ముద్దాయి కోరటానికి వీలుండదు.

## స్పుత్నిక్ స్థాంపులు

మాస్కో, మార్చి 23

భూమిచుట్టూరా రెండవస్పుత్నిక్ ఇప్పటికి (మార్చి 21 నాటికి) రెండువేల సార్లు ప్రదక్షిణం చేసినందుకుచిహ్నంగా సోవియట్ యూనియన్ ప్రత్యేక స్థాంపులను ప్రచురించినట్టు టాస్ వార్తా సంస్థ నేడు వెల్లడించినది.

స్థాంపుమీద ఉపగ్రహం ఎగురుతున్న దృశ్యం చిత్రించబడి "భూమిచుట్టూరా రెండువేలసార్లు ప్రదక్షిణలుమాస్కో" అన్న అక్షరాలు వ్రాయబడి ఉన్నాయట: తారీఖు 1958 మార్చి 21.

## 21 మంది తిరుగుబాటు దార్ల మృతి

అల్జియర్స్, మార్చి 23

అల్జియర్స్ సమీపంలో మెడియా అనే ప్రాంతం వద్ద జరిగినసంఘర్షణలో 21మంది తిరుగుబాటుదార్లు చంపబడినట్టు లేక గాయపర్చబడినట్టు ఫ్రెంచి సైనిక శాఖ నేడు ప్రకటించినది.

## సంక్షిప్త వార్తలు

### కొత్త టిటింగ్ పద్ధతి ప్రయోజనాలు

న్యూఢిల్లీ, మార్చి 23

బ్యాలెట్ పేపర్లపై గుర్తు పెట్టటం అనే కొత్త ఓటింగ్ పద్ధతి ఫలితంగా చెల్లని ఓట్ల సంఖ్య చాలా వరకు తగ్గినది.

పంజాబ్, బొంబాయి, ఆంధ్రప్రదేశ్, అస్సామ్ రాష్ట్రాలలో ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో ఈపద్ధతి అమలులోకి పెట్టబడి దీని మూలంగా చెల్లని ఓట్ల సంఖ్య చాలా వరకు తగ్గించగోవచ్చునన్న విషయం ప్రత్యక్షంగా రుజువైనది ఉదాహరణకు పంజాబ్ లో తొలిసారిగా ఈ పద్ధతి ప్రవేశపెట్టబడినప్పుడు చెల్లని ఓట్ల సంఖ్య లెక్కవేస్తే నూటికి అది 11 వంతులు మాత్రమే ఉన్నది. బొంబాయిలో నూటికి నాలుగు వంతులు; అస్సామ్ లో ఇంకా అంతకంటె తక్కువగా నూటికి మూడున్నర వంతులకు తగ్గినవి.

o o o

## సిరియాలో అరెస్టుల ఉధృతం

లండన్, మార్చి 23

సిరియాలో ఈ రోజున సైనిక అధికారులు, రాజకీయ నాయకులు అనేకమంది అరెస్టు కాబడినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించినది. అరబ్ రిపబ్లిక్ లో చేరిన సిరియాలో ఈ అరెస్టుల ఉధృతం కొద్దిరోజులనుంచి చాలా ఉధృతంగా ఉన్నదట.

o o o

## సౌదీరాజు రాజీనామా వార్తలు అసత్యం

లెబనాన్, మార్చి 23

సౌది అరేబియాలో రాజకీయంగా పెద్ద ప్రతిష్టంభన ఏర్పడట్టు అరబ్ రాజ్యాలలో ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్తలలో నిజం ఏమీలేదని సౌది అరేబియా ప్రభుత్వం ఖండించినట్లు అరబ్ వార్తా సంస్థ తెలుపుతున్నది. రాజ్యానికి వారసులైన యువరాజులు అనేక మంది ఉండటం వల్ల వారిలో పేచివచ్చి సౌదిఅరేబియా రాజు అతని సోదరుడు మహమ్మద్ కు అనుకూలంగా రాజీనామా చేయవచ్చునన్న వార్తలు శుద్ధ అబద్ధమైనవనీ సౌది అరేబియా ప్రభుత్వం ఖండించినదట.

o o o

## ఆల్జీరియా జాతీయ వాదులకు నాసర్ సహాయం

బీరుట్, మార్చి 23

ఆల్జీరియా స్వాతంత్ర్యానికిగాను అక్కడి తిరుగుబాటు జరుపుతున్న జాతీయ వాదులకు ఈయేడాది తప్పక సరిగా సహాయం చేయటానికి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నిశ్చయించుకొన్నట్టు ఈజిప్టు అనుకూల పత్రిక ఆయన 'అల్ కిఫా' అనే ఒక దినపత్రిక నేడువ్రాసినది.

o o o

## సూర్యునిలో తుపానులు

మ్యూనిచ్, మార్చి 23

ఇదివరకు కనీవిని ఎరుగని స్థాయిలో రెండుగంటలపాటు వరుసగా సూర్యునిలో తీవ్రమైన తుపానులు విజృంభించిన విషయాన్ని ఇక్కడి అబ్జర్వేటరీలోని శాస్త్రజ్ఞులు ఈ రోజున రికార్డు చేశారు.

తుపానుల మూలంగా సూర్యగోళం నుంచి వెదిరిన శకలాలు 90 వేల మైళ్ళ దాకా వారంలో పడ్డాయట.

నిన్నటి దినం కూడా సూర్యగోళంలో ఈరకమైన తుపానులు తీవ్రమట్ట జర్మన్ పరిశోధకులు అన్నారు.

o o o

## పర్వతప్రాంత స్టేషన్లకు కన్వెన్షన్ టికెట్లు

న్యూఢిల్లీ, మార్చి 23

పర్వతప్రాంతాలలోని నగరాలకు యాత్రచేసేవారి నిమిత్తమై బయలుదేరిన చోటినుంచి అక్కడి రైల్వేస్టేషన్ల వరకు కన్వెన్షన్ తిరుగు టికెట్లను గత ఏడాదివలెనే యీ ఏడాదిలోకూడా ఏర్పాటు చెయ్యటానికి రైల్వే బోర్డు నిర్ణయించినది.

ఈరీతిగ స్టేషన్లకు కన్వెన్షన్ తిరుగుటిక్కెట్లు ఇవ్వవచ్చు:

పఠాన్ కోట, సిమ్లా, సోలాన్, ధర్మాపూర్ (పంజాబ్), డెహ్రాడూన్, డార్జిలింగ్, కర్సియాంగ్, కలింపాంగ్, షిల్లాంగ్, అబూరోడ్డు, సిపారియా, ఊటకామండ్, కూనూర్, కొడైకెనాల్ రోడ్డు, కోతగిరి.

o

## అమెరికాలో నిరుద్యోగం

వాషింగ్టన్, మార్చి 23

అమెరికాలో నిరుద్యోగం పరిస్థితి మార్చినెలలో కొంతవరకు తగ్గవచ్చునని ఆనవాయతిప్రకారం అనుకొన్నప్పటికి అవిధంగా జరుగలేదు. మార్చి మొదటి అర్ధభాగంలో నిరుద్యోగుల సంఖ్యల రానురాను పెరుగుతూ ఫిబ్రవరిలో అమెరికాలో నిరుద్యోగుల సంఖ్య 5,178,000, మార్చినెలలో అది దాన్ని మించిపోయినది.

o

## జపాన్ లో రైల్వే కార్మికుల సమ్మె

టోక్యో, మార్చి 23

పెచ్చు జీతాల నిమిత్తం పరిమ జపాన్ లోని 80 వేల మంది రైల్వే కార్మికులు ఈ రోజున 24 గంటలపాటు సమ్మె సాగించిన ఫలితంగా దాదాపు 10 లక్షల మంది ప్రయాణికులు రవాణాసౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారు రేపు బుధవారం నాడు మొత్తం దేశం అంతటా ఇంతకంటే పెద్ద యెత్తున సమ్మె జరుగగలదు.

## సూర్య రశ్మితో పని చేసే కొత్త రకం రేడియో

### రెండవ అమెరికా ఉపగ్రహంలో విచిత్రం

అమెరికా పంపిన రెండవ ఉపగ్రహంలో ఉన్న ఒక రేడియో ట్రాన్స్మిటర్ కొన్ని నెలలతరబడి, బహుశా ఒకటి రెండు సంవత్సరాల వరకు, పని చేస్తుందని భావిస్తున్నారు. ఎందుకంటే, ఈ రేడియోలో ఉన్న చిన్న చిన్న సోలార్ బ్యాటరీలు సూర్యరశ్మిని విద్యుచ్ఛక్తిగా మార్చి పనిచేస్తాయి.

వాన్ గార్డ్ రాకెట్ సహాయంతో వదలబడిన ఈ ఉపగ్రహం బరువు మూడు పౌండ్లు, దీని వ్యాసం 6 4 అంగుళాలు, ఇది భూ ప్రదక్షిణ చేస్తూ వుండగా పంపే సమాచారాలను బట్టి శాస్త్రవేత్తలు చెంపరేచర్లలో వచ్చే మార్పులను చాలా కాలం వరకు పరిశీలిస్తూ ఉండగలరు.

ఈ ఉపగ్రహంలో మామూలు బ్యాటరీలతో పనిచేసే మరొక రేడియో కలదు. ఇది ఉపగ్రహంలో పలి వాతావరణాన్ని మాత్రమే తెలుపుతుంది ఈ బ్యాటరీలు కొలదివారాలు మాత్రమే పని చేస్తాయి.

సోలార్ బ్యాటరీలను ఉపగ్రహం యొక్క అల్యూమినియంతొడుగుక్రింద అమర్చి, వాటిపైన ప్రత్యేకపు గాజుతో తయారు చేసిన కిటికీలు అమర్చారు. ఇవి పలవిధంగా అమర్చాలంటే, వీటిలో ఏదో ఒక బ్యాటరీ ఎప్పుడూ సూర్యునివైపు తిరిగివుంటుంది. అయితే, నూటికి 40 వంతుల కాలంలో ఇది భూమినీడలోవుంటుంది. సోలార్ బ్యాటరీలను సైనికశాఖ శాలూకు లేబొరేటరీలలో తయారు చేశారు. ఇవి న్యూజెర్సీ రాష్ట్రంలోని మన్ మన్ లో ఉన్నాయి.

సోలార్ బ్యాటరీలో సిలికన్ లోహంతో తయారుచేసిన 18 అతి పల్చని రేకులుంటాయి. ఈ రేకులమధ్య ఉల్లిపొరంత పల్చనికాళీ ఉంటుంది. వీటిలోకొన్ని నెగెటివ్ రేకులు; మిగిలినవి పాజిటివ్ రేకులు. ఇవి సూర్యరశ్మినిగ్రహించి, దానిని ఎలక్ట్రిసిటీలోకి మార్చగలవు.

బెల్ టెలిఫోన్ కంపెనీ వారు 1954 లో సోలార్ బ్యాటరీలను తయారు చేశారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో టెలిఫోన్ తీగలకు ఎలక్ట్రిసిటీ లోపం లేకుండా చేయడానికి ఆ కంపెనీవారు ఈ బ్యాటరీలను ఉపయోగిస్తున్నారు. ఈ బ్యాటరీల పద్ధతిని బట్టి ఈ ఉపగ్రహంలోని బ్యాటరీలను తయారు చేశారు.

వాన్ గార్డు ఉపగ్రహం లోని ఆరు బ్యాటరీలలో ఒక్కొక్కదాని వైశాల్యం రెండు చదురపు అంగుళాలు వీటివల్ల పనిచేసే రేడియో 108.03 మెగా సైకిల్స్ లో సిగ్నల్ లను పంపుతుంది.

బ్యాటరీలకు కావుదలగా అమర్చిన గాజుకి అద్దాలు ఎంతకాలం చెడిపోకుండా వుంటే ఇవి అంత కాలం పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. చిన్నచిన్న ఉల్కాలువచ్చి ఉపగ్రహానికి తగులుతూ ఉంటాయి. దీనివల్ల గాజుఎన్ని అద్దాలు చెడిపోతే అంతగా రేడియోకి ఎలక్ట్రిసిటీ సప్లయ్ తగ్గుతూ వుంటుంది.

ఉపగ్రహాలలోని రేడియోలకు సోలార్ బ్యాటరీలను అమర్చడం ముఖ్యంగా శాస్త్రవేత్తలకు ఉత్సాహంగా వుంది. ఈ బ్యాటరీలు పనిచేస్తున్నంత కాలం రేడియో పనిచేస్తూ వుంటుందని వాన్ గార్డ్ ఉపగ్రహం డైరెక్టరు డాక్టర్ పి. హాగెన్ అన్నారు.

డాక్టర్ హాగెన్ "ఈ బ్యాటరీలు ఎంతకాలం" పని చేస్తాయన్నది మాత్రమే అన్నారు కాని వాటిని తయారుచేయడానికి సహాయపడిన శాస్త్రవేత్తలలో ఒకరైన డాక్టర్ వాన్స్ ఫ్లర్, ఉల్కాపాతం వలన ఇవి చెడిపోకుండా వుంటే ఒక సంవత్సరమైనా, బహుశా ఇంకా ఎక్కువకాలమూ పని చేస్తాయని అన్నారు.

పరమాణు శక్తితో పనిచేసే నిర్దుష్టమైన జనరేటర్లను కనిపెట్టేవరకు అంతరిక్షం నుంచి మొట్టమొదటి టెలివిజన్ చిత్రాలను ప్రసారం చేయడానికి సోలార్ బ్యాటరీల మీద ఆధారపడి ఉండాలని శాస్త్రవేత్తలు తలపోస్తున్నారు.

చిన్న టెలివిజన్ కెమేరాను ఉపగ్రహంలో పెట్టి అంతరిక్షంలోకి పంపాలని వాన్ గార్డ్ ఉపగ్రహం నిపుణులు

అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు టెలివిజన్ బ్రాడ్ కాస్టుల లాగ పనిచేసే చిత్రాలను ఆ కెమేరా పంపడానికి చాలినంత ఎలక్ట్రిసిటిని సోలార్ బ్యాటరీలు సప్లయి చెయ్యలేవని వారు భావిస్తున్నప్పటికీ, తగుమాత్రపు టెలివిజన్ చిత్రాలు కనిపించగల శక్తి బ్యాటరీలకు లభిస్తుందని వీరు ఆశిస్తున్నారు.

సోలార్ బ్యాటరీ వైశాల్యం ఒక చదురపు గజం వుంటే, సుమారు 1000 వాట్ లఎలక్ట్రిసిటిని అదిఉత్పత్తి చేయగలదు. అందువల్ల అంతరిక్షంనుంచి టెలివిజన్ చిత్రాలను రప్పించడం సుసాధ్యంకేయవచ్చునని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## అమెరికాలో మారుద్యంయేర్పడే పరిస్థితి

### 100కి 8వంతులు నిరుద్యోగులని సెనేటర్ డేగ్లస్

వాషింగ్టన్, మార్చి 22

తీవ్రమైన మాంద్యం యేర్పడే అవస్థ అమెరికాకు చేకూరిందని సెనేటర్ పాల్ డేగ్లస్ (డెమోక్రాట్-ఇల్లినాయిస్) ఈ రోజున ఇక్కడ అన్నారు.

కార్మికులలో నూటికి 9, 10 వంతులు పూర్తిగా నిరుద్యోగులుగా ఉండే పరిస్థితే మాంద్యమని. వెంటనే పన్నులు తగ్గించాలని కోరే ఈ సెనేటర్ నిర్వచించారు ఇట్టివారు ఇప్పుడు 100కి 8 వంతులుగా ఉన్నారని ఆయన అన్నారు.

వార్తాశకలాలు
మంగళవారం, మార్చి 26, 1958
హైదరాబాద్
405.4 మీటర్లు (740 కిలోసైకిళ్లు)
ఉ॥ 6-50 సుప్రభాతం; కార్యక్రమ వివరణ 7-10 తెలుగున వార్తలు 7-15 సి. మునిరత్నమ్మ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీతపాఠం 8-15 ఫోటోలేఖనం: తల్లా 9-00 ప్రసార సమాప్తి.
12-30 కవ్వాలి, నాన్ 2-50 మరాఠీలో వార్తలు 1-00 కన్నడమున వార్తలు 1-30 శాస్త్రీయ సంగీత 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ్ సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-40 సుగమ్ సంగీత 3-30 ప్రసారసమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? యెంకిపాట, కోళ్ళ పెంపకము-లాభసాటిపేరము (ప్రసంగము) మాకూఉన్నాయి, స్వాగతాలు, ప్రశ్నోత్తరాలు, ఆరోగ్య విషయములపై ప్రశ్నల ఉత్తరాలకు జవాబులు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ, అంబరీషోపాఖ్యానం పురాణ కాలక్షేపం 7-30 సాహిత్యములో మధుర ఘట్టములు: భర్తృహరి లోకానుభవము (ప్రసంగము) 7-40 విరామ సంగీతము 7-45 లలితగీత సంగీతము 8-00 శ్రీశైలం రూపకము 8-30 జాతీయ కార్యక్రమము 8-50 సుగమ్ సంగీత 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలోవార్తలు 9-30 హిందూస్థానీ గానసభ 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)
ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 సి. మునిరత్నమ్మ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసారసమాప్తి.
మ॥ 1-00 కోట రామకృష్ణయ్య: వయొలిన్ 1-30 సుగమ్ సంగీత 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 ప్రసార సమాప్తి
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యములో మధుర ఘట్టములు: భర్తృహరి లోకానుభవము; ప్రసంగము 7-40 విరామ సంగీతం 7-45 సవతియకాటు: కథానిక (కన్నడము) 8-00 శ్రీశైలం (రూపకము) రచన: విజయమారి శివరామరావు 8-30 జాతీయ కార్యక్రమము 8-50 శాస్త్రీయ సంగీత 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సి. మునిరత్నమ్మ 9-30 బలిదానం: నాటిక 10-30 జాతీయ గీతం, ప్రసార సమాప్తి.

హైదరాబాద్, మార్చి 24
1958 ఏప్రిల్ 29,30 తారీఖులలో రాజమండ్రి గోదావరి జిల్లా నర్సాపురంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ సాంఘిక సేవల మహాసభ జరుపబడుటకు ఆహ్వానమిటి వారిచే నిశ్చయింపబడినది.

అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు టెలివిజన్ బ్రాడ్ కాస్టుల లాగ పనిచేసే చిత్రాలను ఆ కెమేరా పంపడానికి చాలినంత ఎలక్ట్రిసిటిని సోలార్ బ్యాటరీలు సప్లయి చెయ్యలేవని వారు భావిస్తున్నప్పటికీ, తగుమాత్రపు టెలివిజన్ చిత్రాలు కనిపించగల శక్తి బ్యాటరీలకు లభిస్తుందని వీరు ఆశిస్తున్నారు.

సోలార్ బ్యాటరీ వైశాల్యం ఒక చదురపు గజం వుంటే, సుమారు 1000 వాట్ లఎలక్ట్రిసిటిని అదిఉత్పత్తి చేయగలదు. అందువల్ల అంతరిక్షంనుంచి టెలివిజన్ చిత్రాలను రప్పించడం సుసాధ్యంకేయవచ్చునని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## ధరవరలు

### కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్ గంజ్ ఫోన్: 4255
24-3-1958 సోమవారం

| | | |
|---|---|---|
| సన్నబియ్యం కొ॥ | 57-0-0 | 78-0-0 |
| దొడ్డు .. | 53-0-0 | 54-0-0 |
| అక్కుల్లు కొ॥ | 53-8-0 | 54-8-0 |
| 19వ నెంబరు | 56-0-0 | 58-8-0 |
| గొట్టిబియ్యం | 49-0-0 | 52-0-0 |
| 24 నెంబరు బి॥ | 68-0-0 | 72-0-0 |
| కుసుమబియ్యము | 59-0-0 | 60-0-0 |
| జొన్నలు-తెల్లవి | 35-8-0 | 37-0-0 |
| .. చట్టి | 33-0-0 | 34-8-0 |
| .. పచ్చవి | 33-0-0 | 34-0-0 |
| పసుపు పా॥ | 54-0-0 | 56-0-0 |
| కందులు | 42-6-0 | 42-7-0 |
| ఎర్రకందులు చి॥ | 42-6-0 | 42-7-0 |
| పెసలు | 52-0-0 | 55-0-0 |
| మినుములు | 53-8-0 | 54-8-0 |
| శనగలు | 87-0-0 | 87-8-0 |
| ఉలవలు | 30-8-0 | — |
| తెల్లము | 32-0-0 | 35-0-0 |
| ఎస్. కె. కె బి॥ | 64-0-0 | 66-0-0 |
| మిర్చి | 120-0-0 | 160-0-0 |
| చింతపండు | 29-0-0 | 34-0-0 |
| ఉల్లిగడ్డ | 8-0-0 | 10-0-0 |
| గోధుమలు | 58-0-0 | 64-0-0 |
| ఎర్రగోధుమలు | 56-0-0 | 59-0-0 |
| మక్కగోధుమలు | 61-0-0 | 62-0-0 |
| కుసుమలు | 48-0-0 | 49-8-0 |
| నువ్వులు | 100-0-0 | 110-0-0 |
| ఇలాతిపలుకు చి॥ | 56-0-0 | — |
| ఇలాతిపలుకు పె॥ | 76-0-0 | 77-0-0 |

పబ్లిక్ వర్క్సు శాఖ - ఆంధ్రప్రదేశ్
టెండరు

కృష్ణా జిల్లా, విజయవాడలో చిన్నత హా చేతి పరిశ్రమలకు గాను, యీ దిగువ నుదహరించిన, నమూనాలుగల భవనములు నిర్మించుటకు, సీలు వేసిన టెండర్లు కె. 2 కాంట్రాక్టు ఫారములో విజయవాడ సర్కిలు పబ్లికు వర్క్సు శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు వారికే విజయవాడలో వారి ఆఫీసు వద్ద ది 16 4 1958 తేదీన సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించబడును. మిగతా వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీరువార్కి దరఖాస్తు చేసికొనవలెను. టెండరు షెడ్యూళ్ల కొరకు దరఖాస్తులు ది. 10-4 1958 లోగా సూపరింటెండింగ్ ఇంజనీరువారికి అందవలెను.

టెండరు డాక్యుమెంటు ఖరీదు సెట్టు కి 10-20 రూ లు (పది రూపాయల యిరవై నయాపైసలు).

| కట్టడము నమూనా | ప్రథమ ధరావత్తు |
|---|---|
| 'ఎ' నమూనా, రెండు యూనిట్లు | రూ. 3880 లు |
| 'బి' నమూనా, నాల్గు యూనిట్లు | రూ. 3820 లు |
| 'సి' నమూనా, నాల్గు యూనిట్లు | రూ 2330 లు |
| 'డి' నమూనా, ఎనిమిది యూనిట్లు | రూ. 3120 లు |

సం. సి. కృష్ణారెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు, విజయవాడ సర్కిల్.

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని
బహు శ్రేష్టమైన ఉక్కు ఫర్నిచరు
ఆల్విన్
కొత్తకొత్త డిజైన్లలో మీకు నచ్చిన టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన ధరలకు దొరుకును
పూర్తి వివరాలకు:
హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సు లిమిటెడ్
సనత్ నగర్, హైద్రాబాద్-16


సమపాళ

చలనచిత్ర నిర్మాణంలో ఒక మైలురాయి!

హేమాహేమీ నటీనటులతోను, బ్రహ్మాండమైన సెట్టింగులతోను ఉన్న ఈ చిత్రంవంటి చిత్రాన్ని ఇంతకుముందెన్నడు మీరు చూడలేదు... నేడే చూడండి...

ఎ. వి. ఎమ్. వారి

# భూకైలాస్

నటీనటులు: ఎ. నాగేశ్వరరావు, ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, గోపీకృష్ణ, జమున, ఇ. వి. సరోజ, కమలా లక్ష్మణ్, హెలెన్

కమల్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు: 6-00, 9-30

4 వారాల వరకు ఫ్రీ పాసులు పూర్తిగా రద్దుచేయబడినవి

— కర్ణాటక రిలీజ్ —

(Trupix)

## అణ్వస్త్ర పరీక్షలు

(1వ పేజీ తరువాయి)

టన చేయటం కోసమే అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

గత నెలలో రష్యా తొమ్మిది సార్లు అణ్వస్త్రాలను ప్రేల్చి పరిశోధనలు సాగించినట్టు అమెరికా అణుశక్తి సంఘం వెల్లడించినది. 9 వ పరిశోధన విషయం నిన్నటే వెల్లడించబడినది.

సోవియట్ యూనియన్ కనుక పైన పేర్కొన్న విధంగా ఒక ప్రకటన చేయటం జరిగితే అసియాలోను, తదితర తటస్థ రాజ్యాలలోను అమెరికా పలుకుబడి చాలా దెబ్బతినగలదని వాషింగ్టన్‌లోని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## అణ్వస్త్రాల పరీక్షకు అసమ్మతి

### సమితి కార్యస్థానానికి శాంతిపదయాత్రలు

న్యూహేవెన్ (కెనెట్టికటా), మార్చి 23

పేజేనుంచి, ఫిలడల్ఫియా నుంచి సమితి కార్యస్థానమైనన్యూయార్క్‌కు 'శాంతి పద యాత్రలు' జరుగుతవని ఈరోజు ప్రకటన జరిగింది.

బ్రిటిష్ శాంతి వాదులు ఆల్డర్ మాస్టన్ అనే అణు పరిశోధన నిలయానికి యాత్ర జరిపే సమయాననే ఈ శాంతిపద యాత్ర జరుగుతుంది.

80 మైళ్ళ ఈ పద యాత్ర వచ్చే శనివారం న్యూహేవెన్ నగరము నుండి బయలుదేరుతుందని, ఈ బృందంలో అధమపక్షం 12 మంది ఐనా నీలం రంగు చేతి పట్టెలు ధరిస్తారని, త్రోవలో ఇంకా చాలమంది చేరుతారని ఆశించబడుతున్నదనీ మెథడిస్టు చర్చి పాస్టరు రెవరెండ్ జార్జి టాగర్ట్ తెలిపారు.

ఫిలడల్ఫియానుంచిన్యూయార్కుకు 90 మైళ్ళ పద యాత్ర చేయడానికి యేర్పాట్లు జరుగుతున్నవి.

ఉభయ బృందాలు ఏప్రిల్ నాల్గవ తేదీ, గుడ్‌ఫ్రైడే నాడు న్యూయార్కు చేరి, త్రోవలో సంతకాలు చేయబడిన దరఖాస్తులను సమితి అధికారులకు సమర్పిస్తారు. ఈ దరఖాస్తులు అణ్వస్త్రాల పరీక్షకు అసమ్మతి దెలిపేవిగా ఉంటవి.

కెనెట్టికటా రాష్ట్రానికి చెందిన ఆల్బర్ట్ బిగిలో అనేవాడు పశ్చిమ తీరం నుంచి పసిఫిక్ బాంబు పరీక్షాప్రాంతానికి నావలో ప్రయాణం చేయడం గూడా ఈ ఉద్యమంలో అంతర్భాగమే నని న్యూహేవెన్ ఫాస్టరుతెలిపారు.

తమ ఉద్యమం పట్ల సానుభూతికల కుటుంబాలు త్రోవలో తమకు భోజనము, వసతి కల్పిస్తారని ఈ పదయాత్రికులు ఆశిస్తున్నారు.

## అణ్వస్త్రాల నిషేధానికి పశ్చిమజర్మనీలో ఉద్యమం

ఫ్రాంక్‌ఫోర్టు, మార్చి 23

పశ్చిమ జర్మనీలో అణ్వస్త్రాలను నిషేధించాలని సోషల్ డెమాక్రాటిక్ పార్టీకోరుతున్న కోర్కెను బలపరచడానికి దేశవ్యాప్తంగా సమ్మెజరగాలని ఈ రోజున ఇక్కడ జరిగిన మహా

## రాజ్యసభకు ఎన్నికైన శ్రీమతి సీతాయుద్ధవీర్

శ్రీమతి సీతా యుద్ధవీర్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు. మహిళానవజీవన్ మండలి ప్రధాన కార్యదర్శిగాను, రాష్ట్రీయ మహిళా సమాజ్ ఉపాధ్యక్షురాలుగాను వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుల సలహా సంఘం సభ్యురాలు.

## మైసూర్‌లో కాంగ్రెస్‌కు నాల్గు స్థానాలు

బెంగుళూర్, మార్చి 24

మైసూర్ అసెంబ్లీనుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో నల్గురు కాంగ్రెస్ వారు, ఒక సోషలిస్టు అభ్యర్థి ఎన్నికైనారు.

ఈ ఐదు స్థానాలకు మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పోటీ చేసిన వారిలో మైసూరు రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు కూడా ఒకరట.

## జర్నలిస్టుల వేతనాలు

(1వ పేజీ తరువాయి)

శ్రీరామ్ సుభాగ్‌సింగ్: ఉభయ వర్గాల ప్రతినిధులతో ప్రభుత్వం ఆలోచనలు సాగిస్తున్నట్టు మంత్రిగారు అన్నారుకనుక, ఇటు జర్నలిస్టులు, పత్రికల యజమానులు ప్రభుత్వ ప్రతినిధులతో కలసి పార్టీ సమావేశం ఎప్పుడు ఏర్పాటు చేయబడుతుందో తెలుసుకోవచ్చునా, అంతేగాక ఈ లోగా తాత్కాలిక వేతనాలు ఏర్పాటు ఏమైనా ఉంటుందా?

శ్రీ అబిద్ అలీ: ఉభయ వర్గాలవారితో ఆలోచనలు సాగిస్తున్నామనిఅన్నానే తప్పత్రైపార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని నేను అనలేదు. ఆలోచనలు సభలో ఉద్రోధలు జరిగాయి.

పశ్చిమ జర్మన్ సాయుధదళాలకు అణ్వస్త్రాలను ఇచ్చేసూచనను జర్మనీలో అణ్వస్త్రాలను నిల్వచేసే సూచనను ప్రతిఘటించడానికి ఒక ఉద్యమం ప్రారంభించాలనే కోర్కెను 2/3 వేల మంది బలపరిచారు.

చెడ్ యూనియన్ ఉద్యమము ప్రజాస్వామ్య ఉద్యమమని, నిర్ణయాలను పై సంస్థలుగాక క్రింద సంస్థలు చేయవలసి ఉన్నదని 60 లక్షల మందితోకూడిన చెడ్ యూనియన్ ఫెడరేషను అధ్యక్షుడు హెర్ విల్లిరిక్టర్ అన్నాడు. ఛాన్సలర్ డా॥ కాన్రాడ్ అడనూర్‌ను కలుసుకోవాలని చెడ్ యూనియన్ నాయకులు ఇటీవల కోరారని, ఇట్టి సమావేశానికి ఆయన అంగీకరించారని రిక్టర్ తెలిపారు. 'జర్మనీ పునరైక్యమును గూర్చి, అణ్వస్త్రాలను గూర్చి మాట్లాడుతూ ముసుమ్మెలేకుండానే పరిస్థితి చక్కబడుతుందని నేనుఆశిస్తున్నాను' అని ఆయన అన్నాడు.

ఈ ఉద్యమానికి అనుకూలంగా 40 మంది సంతకాలు చేశారు. వీరిలో 13 గురు శాస్త్రజ్ఞులు దేశమంతటా అనేక వేల సభలు జరుగుతవని సోషల్ డెమాక్రాటిక్ పార్టీ ఆర్గనైజరు అన్నాడు.

ఈ ఉద్యమం చాలావరకు సోషల్ డెమాక్రాటిక్ పార్టీ ప్రచారోద్యమమని ప్రభుత్వంవారు అంటున్నారు. కాని ఈ ఉద్యమంస్వతంత్రమైనదని, దానిలో ఎవ్వరైనా చేరవచ్చునని సోషలిస్టులు అంటున్నారు.

## శ్రీ గోపాలరెడి ప్రశస్త సేవ

(1వ పేజీ తరువాయి)

ప్రధాని నెహ్రూ), ఢిల్లీలో ప్రధాని నెహ్రూ ప్రారంభించిన మహత్తరమైన యజ్ఞానికి ఒక హోతగా ఉండడం తనకు గర్వకారణమౌతున్నదని అన్నారు.

సంగమా ఆంధ్ర విజ్ఞానకోశ సమితి తమ కృషిని శీఘ్రంగా ద్వితీయ పంచవర్షప్రణాళిక కాలంలో తమ పథకాన్ని పూర్తి చేసి, తరువాత మరొక పథకాన్ని చేపట్టాలని డా॥ గోపాలరెడ్డి సలహా యిచ్చారు.

డా॥ వి. రామరాజుగారి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

ఈ ఉత్సవానికి విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామరావుగారు, రాష్ట్ర శాసన సభ్యులు డా॥ ఎమ్. చెన్నారెడ్డి గారు, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీమతి సుశీలదేవి వర్మ మున్నగు ప్రముఖులు హాజరైనారు.

## వాతావరణం

హైదరాబాద్, మార్చి 24

గత 24 గంటలలో తెలంగాణాలో అక్కడక్కడ చినుకులు పడినవి. రాష్ట్రం తక్కిన ప్రాంతాలలో వాతావరణం పొడిగానే ఉన్నది, మహబూబ్ నగర్‌లో 8 దుక్కు-అవర్షం కురిసినది.

రేపు సాయంకాలం వరకు సూచన: ఆంధ్రప్రదేశ్ కొన్ని ప్రాంతాలలో వర్షం, ఉరుములు, మెరుపులతో కూడుకొన్న జల్లులు పడవచ్చు.

జంట నగరాలలో మాత్రం వాతావరణం నిర్మలంగా ఉంటుంది.

ఏప్రిల్ 26 ఉదయం వరకు వ్యవసాయ దారులకు సూచన: ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ జల్లులు పడవచ్చును.

జంట నగరాలలో గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు: గరిష్ట ఉష్ణోగ్రత 91 డిగ్రీలు; కనిష్టఉష్ణోగ్రత 61 డిగ్రీలు

నేడు ఉదయం 8-30 కు 71 డిగ్రీలు.

పూర్తి అయిన తర్వాత ముందు కార్యక్రమాన్ని నిర్ణయిస్తాం. ఇక తాత్కాలిక వేతనాలకు సంబంధించి చెప్పాలంటే ప్రస్తుతానికి అటువంటి ప్రసక్తి లేదు.

శ్రీమతి పార్వతీ కృష్ణన్: వెనుక అటువంటి సమావేశం జరిగినప్పుడు పత్రిక యజమానులు ఒక పేరానికి రావటానికి ఎంత మాత్రం ఇష్టపడలేదు. ఆ దృష్ట్యా జర్నలిస్టులకు తాత్కాలిక వేతనాలఏర్పాటు ఏమైనా ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ అబిద్ అలీ: రెండవ విషయానికి సంబంధించి ఇంతకు ముందే సమాధానం చెప్పాను. ఇక మొదటి విషయాన్ని గూర్చి చెప్పాలంటే సుప్రీమ్‌కోర్టు నిర్ణయం ఎలాఉంటుందో దానికోసం వేచుకొని ఉన్నారు కనుక యజమానులు అప్పుడు ఒక పేరానికి రాలేదు. ప్రస్తుతం బహుశా వారు తమ వైఖరిని మార్చుకోవచ్చు.

ఈ సందర్భంలో శ్రీ గోవిందదాస్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం ప్రస్తుతం ఇండియన్ అండ్ ఈస్టరన్ న్యూస్ పేపర్ సొసైటీ, వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఇండియన్ లాంగ్వేజెస్ న్యూస్ పేపర్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్టు శ్రీ అబిద్ అలీ వెల్లడించారు).

శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ: వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్నైతే రాజ్యాంగబద్ధమైనదీ అని సుప్రీమ్‌కోర్టు వారు అంగీకరించారు కనుక అందులోని నిబంధనలన్నీ అమలు పర్చబడేటట్టు చూడటానికి ప్రభుత్వం ఇనస్పెక్టర్లను నియమిస్తుందా?

శ్రీ అబిద్ అలీ: తప్పనిసరిగా; జర్నలిస్టుల చట్టంలోని నిబంధనలన్నీ పూర్తిగా అమలుపర్చబడవలసినదే. ఇనస్పెక్టర్ల నియామకంతో సహా అన్ని విషయాలకు సంబంధించి తగిన చర్యలు గైకొనబడతాయి.

శ్రీ ఖాదిల్కర్: సాంఘిక ప్రయోజనాలు కలిగిన ఇటువంటి శాసనాన్ని మామూలు కోర్టుల అధికారాలకు అతీతంగా ఉంచి, వాటికోసం ప్రత్యేక కోర్టులను నెలకొల్పే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ అబిద్ అలీ: లోగడ ఒకసారి పేర్కొన్నట్టు రాజ్యాంగాన్ని సవరిస్తే నేగాని అటువంటిదానికి అవకాశం ఉండదు. కనుక ప్రస్తుతానికి మట్టుకు అటువంటి ఆలోచనలు ఏమీలేవు.

శ్రీ ఎస్. సింగ్: వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన ఈ విషయం దాదాపు నాల్గు సంవత్సరాల నుంచి రిఫ్యూరం కాకుండా ఉన్నది. కనుక సభ్యులు ఏదైనా ఇంకొకంటు సత్వరంగా ఫలితాలనిచ్చే పద్ధతిని దేన్నైనా అవలంబించనున్నారా?

శ్రీ అబిద్ అలీ: గౌరవనీయుడైన సభ్యుడికి అటువంటి విషయం ఏదైనా తట్టి, దాన్ని మాకు తెలియజేస్తే ఎంతైనా సంతోషిస్తాను.

Printed and Published by Srimati Seeta Yudhveer at Veer Milap Press, Mukarram jahi Road, Hyderabad Editor: K. S. SUBRAHMANYAM.

## ఆంధ్రలో రేవుల అభివృద్ధి

(1వ పేజీ తరువాయి)

కావడంతో ఈ నగరంలో ప్రభుత్వోద్యోగులకోసం కొన్ని నివాస గృహాలు నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించినదని ఆయన అన్నారు. 1100 నివాస గృహాల నిర్మాణం సాగుతున్నది. త్వరలో అవి పూర్తవుతాయి.

### చర్చా వివరాలు

డిమాండ్లపై చర్చను ప్రారంభిస్తూ పి. డి. ఎఫ్. సభ్యుడు ధర్మభిక్షం తెలంగాణా ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు హీనదశలో ఉన్నాయన్నారు. ఎన్నో గ్రామాలకు అసలు రోడ్లేలేవన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ కార్యకలాపాలన్నీ పట్టణాలకే పరిమితమై ఉన్నాయని ఆయన అన్నారు.

శ్రీ నాగినేని వెంకయ్య (కాంగ్రెస్) గుంటూరు జిల్లాలోని ఒంగోలును రాజధాని హైదరాబాదు నగరంలో కలుపుతూ ఒక రైలు మార్గం సింగరేణి గనులనుంచి విశాఖపట్టణం రేవుకుమరొక రైలు మార్గం వేయాలన్నారు.

శ్రీ జానప్ప (స్వ), హైదరాబాద్, విజయనగరాల మధ్య విమాన సర్వీసు ప్రారంభించాలన్నారు.

శ్రీ దొడ్డ నరసయ్య (పి. డి. ఎఫ్) ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుచేయలన్నారు. నల్లగొండ జిల్లాలో యాత్రాస్థలమైన జానపాడు గ్రామానికి, ఇతర ప్రాంతాలకు రోడ్లు వేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ ఆర్. నరసింహారెడ్డి (కాంగ్రెస్): గద్వాల్ తాలూకాలోని రోడ్లను అభివృద్ధి పరచాలన్నారు.

చర్చను ముగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విశ్వేశ్వరయ్య రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి మొత్తం మీద బాగుగాలేదని అన్నారు. ఈ కారణం చేత అనేక చోట్లలో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

రోడ్డు కార్మికుల ఉద్యోగ పరిస్థితులను బాగు పరచాలని ఆయన కోరారు. వీరికి కూడా 6 రూపాయల అదనపు కరువుభత్యం ఇవ్వాలన్నారు.

## ప్రత్యేక ముద్రణాలయం

(1వ పేజీ తరువాయి)

4.85 లక్షల రూపాయిల మొత్తం ఈ సప్లిమెంటరీ డిమాండులలో చేర్చబడినది. ఈ మొత్తంలో కొంత భాగం కృష్ణా జిల్లాలో బస్సు సర్వీసులను జాతీయం చేయటానికిగాను కొత్త బస్సులు కొనటానికి, డిపోలు నిర్మించటానికి వినియోగించబడుతుంది.

నాగార్జున సాగర్ కాలవల నిర్మాణం, అక్కడ జరుగవలసిన తదితర పనులకు సంబంధించి లాంఛన ప్రాయంగా కొన్ని స్వల్ప మొత్తాలు కూడా అభ్యర్థించబడినవి, గోదావరి నదిపై ప్రాజెక్టుగురించిన దరాప్తు నిమిత్తం కూడా లాంఛన ప్రాయంగా ఒక వంద రూపాయలు అభ్యర్థించబడినవి. భద్రాచలం వడవ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు చెల్లించవలసిన నష్టపరిహారానికి సంబంధించి కూడా లాంఛన ప్రాయంగా మరో వంద రూపాయలు అభ్యర్థించబడినవి.

ఖమ్మం జిల్లా పద్దు క్రింద వేయబడిన 8 కోట్ల రూపాయలు మొత్తం కూడా ఈ సప్లిమెంటరీ డిమాండులలో చేర్చబడినది.

## ప్రకటన

ఒక తాత్కాలిక సబ్-ఓవర్సీర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. కావలసిన విద్యాయోగ్యతలు: అప్పర్ సబ్-అర్డినేట్ (ఉస్మానియా) లేక ఎల్: సి. ఇ. జీతం ఆంధ్ర స్కేలుపై ఇవ్వబడును. అనగా (రు. 70-120) దరఖాస్తులు క్రింద సంతకం చేసిన వారికి 28-3-58 నగాని ఆలోపున గాని అందవలెను.

(సం.) మహమ్మద్ ఉస్మాన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డ్రయినేజ్ డివిజన్, హెచ్. ఎమ్. సి.
లక్డీ-క-పూల్, హైదరాబాద్. ద

ఇండోనేషియా జకార్తా, మార్చి 24 కన్ నూనె కంపెనీలు తిరిగి పనిప్రారంభం

పాకాన్ బరూ ప్రాంతంలోని బించినాయని ఇండోనేషియా ప్రభుత్వ కాల్టెక్స్, స్టాండర్డ్ వాక్యూమ్ అమెరికా సంస్థ నేడు ప్రకటించినది.

## ప్రకటన

హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలోని ప్రభుత్వ ఆస్పత్రులకు 1958-59 వ సం. లో ఆహార పదార్థాలు సప్లయి చేయుటకు తిరిగి టెండర్లు పిలుచుట.

దిగువ పేర్కొనబడిన ఆస్పత్రులకు వాటికెదురుగా చూపబడిన ఆహార పదార్థాలు టెండరు అంగీకరించిన నాటినుండి 31-3-1959 వరకు సప్లయి చేయుటకై సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు డూప్లికేటులో పంపవలెను. టెండర్లు 7-4-1958 సోమవారంనాడు మధ్యాహ్నం 2 గం.ల వరకు మెడికల్ సర్వీసుల అసిస్టెంటు డైరెక్టరు-అకౌంట్సు-గారిచే స్వీకరించబడును.

| | | |
|---|---|---|
| 1 ఉస్మానియా జనరల్ ఆస్పత్రి | గ్రూపు | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 4 ... మాంసము, చేపలు కోడిపిల్లలు, గ్రుడ్లు |
| | ,, | 7 ... మంచుగడ్డ |
| 2 ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 7 ... మంచు గడ్డ |
| 3 సరోజినీదేవి ఆస్పత్రి | ,, | 2 ... పాలు, వెన్న |
| | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 6 ... కూరగాయలు |
| | ,, | 7 ... మంచుగడ్డ |
| 4 రేడియం ఇన్‌స్టిట్యూట్, కేన్సర్ ఆస్పత్రి, హైదరాబాద్. | ,, | 1 ... ప్రావిజనల్స్, ఆయిల్ మెన్ స్టోర్సు |
| | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 6 ... కూరగాయలు |
| | ,, | 8 ... బొగ్గు, వంటచెరకు |
| 5 సుల్తాన్ బజార్ ఆస్పత్రి | ,, | 2 ... పాలు, వెన్న |
| | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 6 ... కూరగాయలు |
| | ,, | 8 ... బొగ్గు, వంటచెరకు |
| 6 మనోవ్యాధుల ఆస్పత్రి | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 7 ... మంచు గడ్డ |
| 7 రొమ్ము వ్యాధులు క్షయ ఆస్పత్రి | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| 8 గోల్కొండ ఆస్పత్రి | ,, | 1 ... ప్రావిజనల్స్, ఆయిల్ మెన్ స్టోర్సు |
| | ,, | 2 ... పాలు, వెన్న |
| | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 5 ... పండ్లు |
| | ,, | 6 ... కూరగాయలు |
| | ,, | 8 ... బొగ్గు, వంట చెరకు |
| 9 చాదర్‌ఘాట్ ఆస్పత్రి | ,, | 1 ... ప్రావిజనల్స్, ఆయిల్ మెన్ స్టోర్సు |
| | ,, | 2 ... పాలు, వెన్న |
| | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 6 ... కూరగాయలు |
| | ,, | 8 ... బొగ్గు, వంట చెరకు |
| 10 పోలీసు ఆస్పత్రి, మలకపేట్ | ,, | 1 ... ప్రావిజనల్స్, ఆయిల్ మెన్ స్టోర్సు |
| | ,, | 2 ... పాలు, వెన్న |
| | ,, | 5 ... పండ్లు |
| | ,, | 6 ... కూరగాయలు |
| | ,, | 8 ... బొగ్గు, వంట చెరకు |
| 11 దవిల్‌పూరా క్లినిక్ | గ్రూపు | 1... ప్రావిజనల్స్, ఆయిల్ మాన్ స్టోర్సు |
| | ,, | 2 ... పాలు, వెన్న |
| 12 స్త్రీలు, పిల్లల నిలోఫర్ ఆస్పత్రి | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 4 ... కేళి కాయగూరలు |
| 13 ఫీవర్ హాస్పిటలు | ,, | 1 ... ప్రావిజనల్స్, ఆయిల్ మాన్ స్టోర్సు |
| | ,, | 3 ... రొట్టె, బిస్కట్లు |
| | ,, | 6 ... కాయగూరలు |
| | ,, | 7 ...మంచుగడ్డ |
| | ,, | 8 ... బొగ్గులు, కట్టెలు |
| 14 టి.బి. హాస్పిటలు, వికారాబాదు | ,, | 8 ... బొగ్గులు, కట్టెలు |

2. టెండరు పరతుల ప్రతి, ప్రతి ఆస్పత్రికి అవసరమైన వస్తువుల జాబితా, టెండరు ఫారాల ప్రతులు రెండు దరఖాస్తుపై 26-3-59 నుంచి ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టరు కార్యాలయం, హైదరాబాదు నుంచి లభించగలవు. అట్టి దరఖాస్తులతో ప్రతి ఆస్పత్రిలోని ప్రతి గ్రూపుకి రూ. 2 చలానా జతచేసి పంపబడాలి. విక్రయమయిన టెండరు ఫారాలు ప్రతి సెట్టుకి అమ్ముకం పన్ను రొక్కంగా కార్యాలయంలో వసూలు చేయబడుతుంది. ప్రతి ఆస్పత్రిలోను ప్రతి గ్రూపుకి చెల్లించబడే రుసుం రూ. 2లు విడి చలానాలో ఇండియా రిజర్వు బ్యాంకి లేక ఇండియా లేక హైదరాబాదు స్టేట్ బ్యాంకు శాఖలలోనైనా లేక యే ప్రభుత్వ ట్రెజరీలోనైనా 27-మెడికల్-మిసిలేనియస్ వద్దు క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖాతాలో చెల్లించబడాలి.

గమనిక:- హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోని ఆస్పత్రులకి సంబంధించిన ప్రతి టెండరుతోను సాల్వెన్సీ సర్టిఫికెట్టు జతచేసి పంపబడాలి. అది 1-10-1957న లేక ఆ తరువాత తీసుకొనబడితహసీల్‌దారు సంతకాన్ని కలిగివుండాలి. లేక దాని సరైన ప్రతి, గెజిటెడ్ అధికారుచే ధృవపరుచబడినది జతచేసి పంపబడాలి. అమ్ముకం పన్ను చెల్లు, రాబడి పన్ను వెరిఫికేషన్ సర్టిఫికెట్లు కూడా టెండరుతో జతచేసి పంపబడాలి.

మిగిలిన వివరాలు వైద్య శాఖ డైరెక్టరు కార్యాలయం నోటిఫికేషన్‌లో లభిస్తాయి.

సం. కె. శ్రీనివాసరావు
వైద్యశాఖ డైరెక్టరు అసిస్టెంటు - అకౌంట్సు-

అశేష ప్రజాదరణ పొందిన ఉత్తమచిత్రం

నరసు స్టూడియో (మద్రాసు) వారి

# సీతారామజననం

అశోక్‌కుమార్, వైజయంతిమాల, జగ్‌దేష్ శేఠ్, పద్మిని, మన్‌మోహన్‌కృష్ణ, రాజసులోచన, జానీవాకర్

జమరుద్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

జమరుద్‌లో మాత్రం ప్రతిరోజు 3-30 గంటలకు మ్యాటినీ షోలు

ఇంకా: చిత్రలేఖ బీదర్ — 28-3-58 నుంచి సిండ్ లాతూర్ — రాజరాజేశ్వరి వరంగల్

— ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్ —

(Trupix)

నేడే చూడండి!

అత్యద్భుతమైన పౌరాణిక చిత్రంగా ఉభయ నగరాల ప్రేక్షకులచేత ప్రశంసలను అందుకుంటున్నది... ఇదివరకు ఏ చిత్రాన్నికూడా ప్రేక్షకులు ఇంత విరగబడి చూడలేదు... నేడే కుటుంబ సమేతంగా వచ్చి చూడండి...

బసంత్ పిక్చర్స్ వారి

# శ్రీ రామభక్త హనుమాన్

(అనేక స్టంట్ సీనులను కలిగిన పక్కా తెలుగు చిత్రం)

గేవా కలర్‌లో సంపూర్ణ రామాయణమును ఒకట్నార రాత్రిలో చూడండి

పాటలు, మాటలు శ్రీ శ్రీ — సంగీతం విజయభాస్కర్ — స్టూడియో ఫిలిం సెంటర్, మద్రాసు

దీపక్ మహల్ హైదరాబాద్ — చిత్రాటాకీస్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Cima) — పూర్ణా రిలీజ్ — ఇంకా: మార్కండేయ వరంగల్

నేడే చూడండి!!

28-3-58 శుక్రవారంనాడు గొప్ప విడుదల!

సిప్పీ ఫిలిమ్స్ (ప) లిమిటెడ్ వారి

# లైట్ హౌస్

అశోక్ కుమార్, నూతన్, నిగార్, జానీవాకర్, మాస్టర్ ఫక్కు, నాజి, షీలావాజ్, రాజన్ కపూర్

దర్శకత్వం: బి. పి. సిప్పీ — సంగీతం: ఎస్. దత్తా

అశోక్ హైదరాబాద్ (TRUPIX) — లిబర్టీ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

— విజయరిలీజ్ —